నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 21-2-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 152 పేజీలు:6 వెల: రూ.1/-

పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి- కొప్పుల ఈశ్వర్

కరీంనగర్, ఫిబ్రవరి 20: (నేటినిజం ప్రతినిధి): : వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో జిల్లా బీ ఆర్ ఎస్ కార్యాలయంలో రామగుండం నియోజక వర్గ బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, ఇంచార్జులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడారు. లక్ష్య సాధనలో నిరంతరం పార్టీ కోసం శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, మేయర్ అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 21 నుండి యాదాద్రి బ్రహ్మోత్సవాలు

యాదాద్రి భువనగిరి పిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 21 నుండి వచ్చె నెల 3 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇ.ఓ. గీతా రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలు ఏర్పాట్ల పై సోమవారం తన చాంబర్ ఆయా శాఖ ల అదికారులతొ సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఇ.ఓ. మాట్లాడు తూ ఈ నెల 27 న ఎదుర్కొ లు, 28 న శ్రీ స్వామి వారి తిరి కళ్యాణోత్సవం, మార్చి 1 న రథోత్సవం వంటి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. స్థానిక పొలిస్ మరియు రెవెన్యూ అదికారులతొ ఇప్పటికె మాట్లాడమని తెలిపారు . భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అదిక సంఖ్య లో పాల్గొని భగవంతుని ఆశీర్వాదాలు పొందాలని ఆమె కోరారు.కాగ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి అకండ జ్యోతి యాత్ర ఈ నెల 18 న హైదరాబాద్ లోని బర్కత్ పురా లోని యాద్గార్ భవన్ నుండి ప్రారంభమైంది. రామంతాపూర్, ఉప్పల్, మేడిపల్లీ,ఘటకేసర్, బీబీనగర్, భువనగిరి, రైగిరి గుండా 21 వతేదీ యాదగిరి గుట్టకు చేరుకోనుంది.ఈ సందర్భంగా అఖండ జ్యోతి యాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున నీరాజనం పలుకుతున్నారు.

బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిన ఉత్తర కొరియా

సీయోల్ (ఉత్తర కొరియా) ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఉత్తర కొరియా సోమవారం బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించింది. అమెరికా-దక్షిణ కొరియా కసరత్తుల తర్వాత నార్త్ కొరియా 48 గంటల్లోనే బాలిస్టిక్ క్షపణినిప్రయోగించినట్లు దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. ఉత్తర కొరియా సోమవారం తూర్పు సముద్రం వైపు బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిందని సియోల్ జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ తెలిపింది.సోమవారం ఉదయం ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిందని జపాన్ ప్రధాని కార్యాలయం కూడా ట్వీట్ చేసింది.యునైటెడ్ స్టేట్స్, దక్షిణ కొరియా ఆదివారం సంయుక్తంగా ఎయిర్ డ్రిల్స్ నిర్వహించిన నేపథ్యంలో ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ హెచ్చరిక జారీ చేశారు. తమ ఫైరింగ్ రేంజ్ గా ఫిసిఫిక్ ను మారుస్తామని కిమ్ జోంగ్ హెచ్చరించారు.

మన్యంకొండ దేవస్థానంలో ఉచిత సామూహిక వివాహాలు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20: పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ దేవస్థానం వద్ద శాంతానారాయణగౌడ్, లక్ష్మీ వేంకటేశ్వరస్వామి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించాలని సంకల్పించినట్లు రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన మంత్రి.. మే 7న వివాహాలకు ముహూర్తం ఖరారు చేశామన్నారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పేద జంటలకు ఉచితంగా వివాహాలు జరిపిస్తామని చెప్పారు.

ఈ మేరకు మన్యంకొండ దేవస్థానంలో అన్ని రకాల వసతులు కల్పిస్తామని మంత్రి తెలిపారు. ఇందు కోసం పేదింటి జంటలు ఏప్రిల్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలని, వధూవరులకు పట్టువస్త్రాలు, పెండ్లికి కావాల్సిన సామగ్రిని ఉచితంగా సమకూరుస్తామని చెప్పారు. అవసరమైతే తన సతీమణితో కలిసి కన్యాదానం చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని మంత్రి పేర్కొన్నారు. వంద మందికి ఒకేసారి పెండ్లిండ్లు చేసేలా మన్యంకొండ ఆలయం వద్ద పెద్ద హాలు నిర్మిస్తున్నామని, అలాగే ఏసీ కల్యాణ మండపం, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

పెండ్లిళ్లు చేసుకున్న జంటలు వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని గుట్టపై ఒకరోజు ఉండేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. రూ.25 కోట్లతో నిత్యాన్నదాన సత్రం, 20 గదులతో వసతి కేంద్రం, రూ.5 కోట్లతో ప్రసాదం కౌంటర్‌ను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. సామూహిక వివాహాలను ప్రతి ఏటా నిర్విఘ్నంగా నిర్వహిస్తామన్నారు. వచ్చే ఏడాది జిల్లావ్యాప్తంగా, ఆ తర్వాత ఉమ్మడి జిల్లావ్యాప్తంగా, చివరగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేదలకు సామూహిక వివాహాలు జరిపిస్తామని చెప్పారు.

మన్యంకొండ ఆలయానికి 320 ఎకరాల భూమి ఉన్నదని, అందులో అద్భుతంగా నందనవనం తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. గుట్టకింద ఉన్న అలివేలు మంగతాయారు ఆలయం వద్ద విశాలమైన స్థలంలో టెంపుల్ టూరిజంకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే తొలి రోప్‌వే సౌకర్యాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తయిందని, మూడు మల్టీనేషనల్ కంపెనీలు టెండర్లు వేశాయని, త్వరలో వాటిని ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. నేరుగా గర్భాలయం వరకు వెళ్లడానికి రోప్‌వే ఉపయోగపడుతుందని, కొండ మధ్య నుంచి లిఫ్ట్ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ మూటూపే పలయు తెలుగును
కూటములగ నేర్పిడి తెలుగును గొలువవలెన
పాటలుగా పద్యములగ
కోటలనిల్పంగ పలయు కూరిమిమీరన్ !!

(ఫిబ్రవరి 21 మాతృభాషా దినోత్సవం...)

-రాధశ్రీ

సెల్:9494481210

అస్పత్రుల్లో త్వరలో 1400 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ: మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 20: రాష్ట్ర ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలంగాణ ఆర్థిక, ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు చెప్పారు. ఇవాళ హైదరాబాద్‌లోని పేట్ల బురుజు ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో జరిగిన 'ఇన్‌ఫెక్షన్ ప్రివెన్షన్, ఎర్లీ డిటెక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్'లో ఆయన మాట్లాడారు. పేట్ల బురుజు మాదిరిగానే ప్రతి ఆస్పత్రి ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు.

పేట్ల బురుజు ఆస్పత్రికి ఎక్కువగా క్రిటికల్ కేసులు వస్తాయని, కాబట్టి ఇక్కడ మరణాల సంఖ్య పెరగకుండా చూడాలని సంబంధిత అధికారులను, వైద్య సిబ్బందిని మంత్రి కోరారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మంది బాలింతలు, గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా వచ్చే నెలలో నిమ్స్ ఆస్పత్రిలో ఎంసీహెచ్ ఆస్పత్రిని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం ఎంసీహెచ్ ఆస్పత్రుల సంఖ్యను పెంచామని చెప్పారు. ప్రాథమిక స్థాయిలో గర్భిణీల్లో సమస్యలను గుర్తిస్తే మరణాల సంఖ్యను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. అంతేగాక మాతాశిశు మరణాలపై లోతైన విశ్లేషణ చేయాలని సూచించారు.

అంతేగాక, రాష్ట్రంలో త్వరలోనే 1400 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. పేట్ల బురుజు ప్రసూతి ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తన ప్రసంగానికి సంబంధించిన వీడియోను మంత్రి హరీష్‌రావు తన అధికారిక ట్విటర్ ఖాతాలో పోస్టు చేశారు.

కేసీఆర్‌ను నిలువరించేందుకు కుట్ర : మంత్రి జగదీశ్‌రెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 20: రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, రైతు పథకాలు ప్రధాని మోదీని కలవరపెడుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందనే భయంతో మోదీ అండ్ గ్యాంగ్ సీఎం కేసీఆర్‌ను నిలువరింపజేసే కుట్ర చేస్తున్నది రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. రైతుబంధు సమితి నల్లగొండ జిల్లా కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.దేశంలో ఎక్కడా అమలు కాని సంక్షేమ పథకాలతో పాటు ప్రధానంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు అమలు చేసే 24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా, రుణ మాఫీ మోదీ సర్కార్‌ను కలవర పెడుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందనే భయంతో మోదీ అండ్ కో సీఎం కేసీఆర్‌ను నిలువరించి ఈ పథకాలు ఆపివేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. 27 ఏండ్లుగా గుజరాత్‌లో, 22 ఏండ్లుగా మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ, ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్, జార్ఖండ్ రాష్ట్రాల్లో అధికారంలో ఉండి ఎందుకు 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

దేశంలో బీజేపీ చేస్తున్న దేశ ద్రోహం గురించి సీఎం కేసీఆర్ రెండు గంటల పాటు చెప్తే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రులు ఎందుక సమాధానం ఇవ్వడం లేద న్నారు. కేసీఆర్ గురించి, ఇక్కడి పథకా ల గురించి దేశ వ్యాప్తంగా చర్చ జరు గుతుందని, దీనిపై ప్రశ్నిస్తారనే భయం తోనే ముఖ్యమంత్రిని నిలువరించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో 140 కోట్ల ప్రజల సొమ్మును దోచుకుంటూ ప్రభుత్వ ఆస్తులను అమ్ముకుంటూ అదానీ వంటి వాళ్లను పెంచితే.. ఆయన నిర్వాకం వల్ల రూ .15 లక్షల కోట్లు గంగ పాలైందన్నారు.అనంతరం రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ రైతులకు ఇచ్చే 24 గంటల కరెంట్, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, ఇతర పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం, 46వేల చెరువుల పూడికతీత, 19లక్షల పంపు సెట్లకు 24 గంటల కరెంట్, రైతులకు పెట్టుబడి, రైతు బీమా, పంట కొనుగోళ్లు విధానం చూసి పంజాబ్ సీఎం భగవంత్ మానే ఎంతో ఆశ్చర్యపోయి ప్రశంసించినట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన ఛత్తీస్‌గఢ్ వ్యవసాయ శాఖ మంత్రి కూడా ఇలాంటి అభివృద్ధి ఎక్కడా చూడలేదని అన్నారన్నారు. కార్యక్రమం లో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, గాదరి కిశోర్‌కుమార్, షీప్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్, ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి పాల్గొన్నారు.

ఆత్మగౌరవ భవన నిర్మాణాలపై గంగుల ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 20:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న బీసీ ఆత్మగౌరవ భవనాలపై మంత్రి గంగుల కమలాకర్ సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మినిస్టర్స్ క్వార్టర్స్‌లో నిర్వహించిన సమీక్షలో బీసీ సంక్షేమశాఖ ఉన్నతాధికారులు, తెలంగాణ స్టేట్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు, హెచ్ఎండీఏ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నెలాఖరు వరకు అన్ని భవనాలు వెనుకబడిన వర్గాలపై ఆపేక్షతో వేలకోట్ల విలువ చేసే కోకాపేట, ఉప్పల్ బగాయత్ తదితర విలువైన ప్రాంతాల్లో సీఎం కేసీఆర్ 87.3 ఎకరాలు, రూ.95.25 కోట్లను 41 బీసీ సంఘాలకు కేటాయించారన్నారు. ఆయా కులాల ఆత్మగౌరవం ప్రతిఫలించేలా నిర్మించుకోవడానికి కుల సంఘాల ట్రస్టులకే నిర్మాణ బాధ్యతలు సైతం అప్పగించినట్లు తెలిపారు. 13 సంఘాలు సొంతంగా భవనాల్ని నిర్మించుకుంటున్నాయని, మిగతా భవనాలను ప్రభుత్వమే నిర్మిస్తుందన్నారు.

ఇప్పటికే 10 ఎకరాలు రూ.10 కోట్లతో యాదవ, కురుమ ఆత్మగౌరవ భవనాలను కోకాపేట్లో తీర్చిదిద్దామని ఇవి తుది దశలో ఉన్నాయన్నారు. మరో మూడు సంఘాల భవన నిర్మాణాలకు టెండర్లు పిలిచామన్నారు. మిగతా 18 సంఘాలకు సైతం నెలాఖరులోపు టెండర్లు ఖరారు చేయాలని అదేశించారు. అదేవిదంగా ట్రస్టులు ఈ నెల 5, 7 తారీఖుల్లో భూమిపూజ పూర్తి చేసుకున్నాయని, వీటిలో ఆత్మగౌరవ భవన నిర్మాణాలను సైతం మార్చి నుంచి ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలన్నారు మంత్రి ఆదేశించారు.

ఇప్పటికే కోకాపేట, ఉప్పల్ భగాయత్‌లో హెచ్ఎండీఏ అభివృద్ధి పనులను చేపట్టిందని, కోకాపేటలోని ప్రతీ ఆత్మగౌరవ భవనానికి అప్రోచ్ రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు ఈ నెలాఖరుకు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన నోడల్ ఆఫీసర్లు నిరంతరం ఆయా కుల సంఘాలతో సంప్రదింపులు జరుపుతూ వారి కుల ఆత్మగౌరవం ఇనుమడించేలా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ డీడీ సంధ్య, రజక ఫెడరేషన్ ఎండీ చంద్రశేఖర్, టీఎస్ డబ్ల్యూబీసీ సీఈ అనిల్ కుమార్, ఈఈ కుమార్ గౌడ్, ఎస్ఈ శైలేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నకిలీ కరెన్సీ ముఠా అరెస్ట్ -రూ. 27 లక్షల ఫేక్

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నగరంలో నకిలీ కరెన్సీ ముఠా ను సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం క్రైమ్ డీసీపీ శబరిష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఓల్డ్ సిటి లో ఒక ఇంటిపై సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి రూ. 27 లక్షల ఫేక్ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆ గ్యాంగ్‌లో ముగ్గురు కీలకంగా ఉన్నారని, అందులో రామేశ్వరి అనే మహిళ కూడా ఉందని.. అదుపులోకి తీసుకున్నామని డీసీపీ చెప్పారు. ఫేక్ కరెన్సీ తయారీలో రమేష్ బాబు అనే వ్యక్తి ప్రధాన నిందితుడని, అతను గుజరాత్‌లో కూడా ఫేక్ కరెన్సీ సర్క్యూలేట్ చేసాడని డీసీపీ శబరిష్ తెలిపారు. నకిలీ కరెన్సీ తయారీకి ఉపయోగించిన లాప్‌టాప్, లామినేషన్ ప్రింటర్, పేపర్, కలర్ బాక్స్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రధాన నిందితుడు కస్తూరి రమేష్ బాబుతోపాటు మరో నిందితుడు పరారీలో ఉన్నారని వారి కోసం పోలీసులు గాలింపుచర్యలు చేపట్టాం-న్నారు. రమేష్ బాబు గతంలో గోపాలపురంలో ఫేక్ కరెన్సీ కేసులో అరెస్ట్ అయ్యాడన్నారు. జైల్లో ఉన్నప్పుడు హాసన్ అనే వ్యక్తి పరిచయమయ్యాడని, రమేష్ బాబుకు రామేశ్వరి సోదరి అవుతుందన్నారు.నిందితులపై హైదరాబాద్‌లో పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని, యూట్యూబ్ ద్వారా దొంగ నోట్లు తయారీని నిందితులు నేర్చుకున్నారని డీసీపీ శబరిష్ తెలిపారు. ప్రధాన నిందితుడు రమేష్ బాబును కస్టడీలోకి తీసుకుంటే మరిన్ని విష యా లు వెలుగులోకి వస్తాయన్నారు. ఈజీ మనీ కోసమే వీరంతా ఫేక్ కరెన్సీ తయారీకి పూనుకున్నారని డీసీపీ శబరిష్ పేర్కొన్నారు.

జీనోమ్ వ్యాలీలో గ్లాండ్ ఫార్మా పరిధి విస్తరణ..

మరో రూ.400 కోట్ల పెట్టుబడి: ట్విటర్‌లో మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 20: ప్రముఖ ఫార్మా కంపెనీ గ్లాండ్ ఫార్మా జీనోమ్ వ్యాలీలో తన కార్యకలాపాలను మరింత విస్తరించింది. కొత్తగా రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. దాంతో మరో 500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపింది. ఇవాళ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో సమావేశం అనంతరం గ్లాండ్ ఫార్మా ఈ విషయాన్ని వెల్లడించింది.

ఇదే విషయాన్ని మంత్రి కేటీఆర్ తన అధికారిక ట్విటర్ ఖాతాలో ప్రకటించారు. జీనోమ్ వ్యాలీలో గ్లాండ్ ఫార్మా తన కార్యకలాపాలను మరింత విస్తరిస్తున్నదని ప్రకటించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. కొత్తగా రూ.400 కోట్ల పెట్టుబడితో బయాలజికల్స్ లాంటి అడ్వాన్స్ ఏరియాల్లో 500 ఉద్యోగాల సృష్టి జరుగనుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర లైఫ్ సైన్సెస్, జీనోమ్ వ్యాలీల శక్తి నిత్యం బలోపేతమవుతోందని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ర్యాలీకి మేఘాలయలో చుక్కెదురు

మోదీ బీజేపీ ర్యాలీకి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమతి నిరాకరణ

మేఘాలయ ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ర్యాలీకి మేఘాలయలో చుక్కెదురైంది. మేఘాలయలోని స్టేడియంలో ప్రధాని మోదీ బీజేపీ ర్యాలీకి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమతి నిరాకరించిన వ్యవహారంసంచలనం రేపింది. ముఖ్యమంత్రి కాన్రాడ్ కె సంగ్మా సొంత నియోజకవర్గమైన సౌత్ తురాలోని పీఏ సంగ్మా స్టేడియంలోప్రధాని మోదీ ఎన్నికల ర్యాలీనినిర్వహించేందుకు బీజేపీకి మేఘాలయ క్రీడా విభాగం అనుమతి నిరాకరించింది.ఫిబ్రవరి 24వతేదీన షిల్లాంగ్, తురాలో ప్రధాని మోదీఎన్నికల ప్రచారం నిర్వహించాల్సి ఉంది.“స్టేడియంలో ఇంత పెద్ద సమావేశాన్ని నిర్వహించడం సరికాదని మేఘాలయ క్రీడా విభాగం పేర్కొంది,స్టేడియంలో నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నందున సైట్‌లో ఉంచిన మెటీరియల్ భద్రత కోసం సభకు అనుమతించడం లేదని జవాబిచ్చారు. అందువల్ల ప్రత్యామ్నాయ వేదిక అలోట్‌గ్రే క్రికెట్ స్టేడియంలో సభ అనుమతి విషయమై పరిశీలిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి స్వప్నిల్ టెంబే తెలిపారు.127 కోట్లతో నిర్మించిన ఈ స్టేడియాన్ని గతేడాది డిసెంబర్ 16న ముఖ్యమంత్రి ప్రారంభించారు.స్టేడియం ప్రారంభోత్సవం జరిగిన రెండు నెలల తర్వాత ప్రధానమంత్రి ర్యాలీకి స్టేడియం అసంపూర్తిగా ఉందని, అందుబాటులో లేదని ఎలా ప్రకటించగలరని బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.“కాన్రాడ్ సంగ్మా,ముకుల్ సంగ్మా మమ్మల్ని చూసి భయపడుతున్నారా? వారు మేఘాలయలో బీజేపీ వేవ్‌ను అరికట్టడానికి ప్రయత్నిస్తున్నారు. మీరు ప్రధానమంత్రి ర్యాలీని ఆపడానికి ప్రయత్నించవచ్చు, కానీ రాష్ట్ర ప్రజలు బీజేపీకి మద్దతు ఇవ్వడానికి నిర్ణయించుకున్నారు” అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రితురాజ్ సిన్హా అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఇతర బీజేపీ స్టార్ క్యాంపెయినర్ల ర్యాలీలకు ప్రజల స్పందన చూసి ఇతర పార్టీలు అవాక్కయ్యాయని సిన్హా ఆరోపించారు.



ఆహ్వానం

'కవిరత్న', 'జాతీయకవి'

డా. నాగభైరవ కోటేశ్వరరావుగారి కవితా వైభవం

అధ్యక్షులు : డా. జక్కంపూడి సీతారామారావు
ప్రముఖ వైద్యులు, న్యాయవాది, రచయిత

ముఖ్య అతిథి : శ్రీ పెనుగొండ లక్ష్మీనారాయణ
అ.ర.సం. జాతీయ కార్యదర్శి

విశిష్ట అతిథులు : శ్రీ రావెల సాంబశివరావు
విశ్రాంత రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

శ్రీ చిటిపోతు మస్తానయ్య
అధ్యక్షులు, దేవస్థానం పాలకమండలి

శ్రీ నాగభైరవ వీరబాబు
ఫౌండర్ & డైరెక్టర్, శ్రీ నాగభైరవ అకాడమీ, ఒంగోలు

ఆత్మీయ అతిథులు : శ్రీ గాదేపల్లి దివాకరదత్తు
ప్రముఖ సాహితీవేత్త, అద్దంకి

శ్రీ మోదుగుల రవికృష్ణ
వివిఐటి, నంబూరు.

శ్రీ శెట్టెం చంద్రమోహన్
ప్రిన్సిపాల్; రెడ్డి బి.యిడి. కళాశాల, గుంటూరు.

డాక్టర్ నాగభైరవ స్మారక సాహిత్య పురస్కారం

గ్రహీతలు : శ్రీ డి.వి.యమ్. సత్యనారాయణ (2022)
శ్రీ అబ్దుల్ రజా హుస్సేన్ (2023)

వేదిక : అన్నమయ్య కళావేదిక
శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయం
బృందావన్ గార్డెన్స్, గుంటూరు

సమయం : 22.02.2023 బుధవారం
సాయంత్రం గం. 6.30 ని.లకు

నిర్వహణ: 'కళారత్న' డా. భూసురపల్లి వేంకటేశ్వర్లు, గుంటూరు.

తెలుగు భాషకు పరభాషామోజు తెగులు

(21 ఫిబ్రవరి "అంతర్జాతీయ మాతృభాష దినం" సందర్భంగా)

సమాజ సమైక్యత, గుర్తింపు, శాంతి స్థాపన, సమాచార వితరణ, విద్య, ఉద్యోగ ఉపాధులు, సమగ్రాభివృద్ధి, జీవన సరళి, నాగరికత, సాంస్కృతిక వికాసం, ఆచార వ్యవహారాలు లాంటివి మాతృభాషపై ఆధారపడి ఉంటాయి. మాతృభాషతో సమాజ సాంస్కృతిక వైవిధ్యానికి దగ్గరి సంబంధం పెనవేసుకొని ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా 7000 భాషలు ఉన్నాయని అంచనా. యునెస్కో అంచనాల ప్రకారం వీటిలో దాదాపు 43 శాతం అనగా 3000లకు పైగా భాషలు అంతరించే స్థితిలో ఉన్నాయని తేలింది. కొన్ని భాషలకు లిపి లేదు, 40 శాతం భాషల్లో విద్యాభ్యాసం జరగడం లేదు. ఈ నేపథ్యంలో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ భాషలను కాపాడుకోవడం, రక్షణ చర్యలు తీసుకోవడం, మాతృభాషను మాట్లాడే ప్రజలను ప్రోత్సహించడం లాంటి అంశాల్లో అవగాహన కల్పించడానికి 21 ఫిబ్రవరి 2000 నుండి ప్రతియేటా 21 ఫిబ్రవరిన 'అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం బంగ్లా భాషను అధికారికంగా గుర్తించడానికి చేసిన పరిరక్షణ ఉద్యమ కృషిలో భాగంగా 21 ఫిబ్రవరిన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఐరాస సభ్యదేశాల్లో నిర్వహించుట జరుగుతోంది.

మాతృభాష కోసం రక్తమేడి?:

1947లో భారతదేశ విభజన ఫలితంగా ఏర్పడిన పాకిస్థాన్‌లో ఈస్ట్ పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్), వెస్ట్ పాకిస్థాన్ (నేటి పాకిస్థాన్)లు ఏర్పడ్డాయి. ఈ రెండు పాకిస్థాన్‌లు ఇండియాతో వేరు చేయబడిన ప్రాంతాలుగా భాష, సాంస్కృతిక వైవిధ్యాలను కలిగి ఉన్నాయి. 1948లో పాకిస్థాన్ ప్రభుత్వం ఉర్దూను ఏకైక భాషగా గుర్తించడంతో బంగ్లాదేశ్‌లో బంగ్లా భాషను మాట్లాడే అధిక శాతం ప్రజలు ధీరేంద్రనాథ్ దత్తా నేతృత్వంలో తమ భాష గుర్తింపు కోసం తీవ్రస్థాయిలో 'భాషా ఉద్యమం' చేపట్టారు. 21 ఫిబ్రవరి 1952 భాషా ఉద్యమకారులను పాకిస్థాన్ ప్రభుత్వం అణచి వేసే క్రమంలో ఢాకా నగరంలో జరిగిన పోలీసు కాల్పుల్లో ఐదుగురు చనిపోగా, వందల మంది గాయపడటం జరిగింది. తమ మాతృభాష గుర్తింపు కోసం జరిగిన అరుదైన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన భాషాభిమానుల స్మారకంగా ప్రతియేటా 21 ఫిబ్రవరిన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం జరుపుకోవాలని ఐరాస, యునెస్కోలు నిర్ణయించాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో మాతృభాషలను రక్షిస్తూ బహుభాషలను ప్రోత్సహించాలని పిలుపు ఇవ్వడం జరిగింది.

మాతృభాషలో బోధన అంతరిస్తోందా:

మానవాళి సంస్కృతి, వారసత్వం, జీవన సరళి, పండుగలు, సామరస్యం, వేడుకలు లాంటివి మాతృభాష మీదనే ఆధారపడి ఉంటాయి. నేటి విద్యావిధానంలో బహుభాషా అవగాహన కనీస అవసరంగా మారుతోంది. ప్రతి ఒక్క విద్యార్థి మాతృభాష, జాతీయ భాష, అంతర్జాతీయ భాషను నేర్చుకోవలసిన అగత్యం ఏర్పడింది. ఆంధ్ర తెలంగాణ యువత మాతృభాషగా తెలుగును, జాతీయ భాషగా హిందీ, అంతర్జాతీయ భాషగా ఇంగ్లీష్‌లను తప్పనిసరిగా నేర్చుకోవలసి వస్తున్నది. ఉద్యోగ ఉపాధుల నిమిత్తం శిశు తరగతి నుంచి ఆంగ్ల మాధ్యమంలో విద్యాభ్యాసం చేస్తూ, ఆంగ్లంపై అవ్యాజ ప్రేమతో తెలుగు, హిందీలను చులకనగా చూసే సంస్కృతి రావడం విచారకరం. ప్రాథమిక విద్య తప్పనిసరిగా మాతృభాషలోనే ఉండాలని, జాతీయ భాష హిందీ పట్ల అవగాహన కోసం విద్యలో తప్పనిసరి భాగం చేయాలని, విశ్వమే కుగ్రామం అయిన వేళ ఉద్యోగ ఉపాధులను నిలదొక్కుకోవడానికి ఆంగ్లాన్ని నేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రపంచ భాషల పరిరక్షణ చర్యల్లో భాగంగా 2022-32 దశాబ్దాన్ని 'ఐరాస అంతర్జాతీయ స్వదేశీ (గిరిజన) భాషల దశాబ్దం'గా ప్రకటించడం విశేషంగా చెప్పవచ్చు. నేటి సమాజంలోని చట్టాలు చేసే వారు, మేధావులు, తల్లితండ్రులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, కుటుంబాలు బహుభాషా విద్యావిధానాన్ని రూపొందించే క్రమంలోనే 'నూతన విద్యా విధానం-2020' ప్రవేశ పెట్టబడింది.

మాతృభాషను చులకన చేయవద్దు..!

మాతృభాష అభిమానంతో ఆంగ్లాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు నిరాశాజనకం అవుతుంది. పరభాష మోజులో మాతృభాషను చులకన చేస్తే, అమ్మ భాషకు ద్రోహం చేసినట్లే అని నమ్మాలి. మాతృభాష సజీవం చేయడానికి రేడియో కార్యక్రమాలు, అంతరించే స్థితిలో ఉన్న భాషలకు ఊపిరి పోయడం, భాషాభిమానులను గౌరవించడం, భాషావేత్తలకు పురస్కారాలు అందించటం, గిరిజన తెగల భాషకు ఊతం ఇవ్వడం, అరుదైన భాషను నేర్చుకునే అవకాశం ఇవ్వడం, భాషా వ్యాప్తికి సామాజిక మాధ్యమాలను వినియోగించడం, 2022-32 దశాబ్దాన్ని గిరిజన భాషల దశాబ్దంగా ఘనంగా పాటించడం, మాతృభాషలో ఫిలిం ఫెస్టివల్స్ నిర్వహించడం, చొరవ తీసుకొని మాతృభాషను నేర్చుకోవడం, మాతృభాషలోనే మాట్లాడటం లాంటి చర్యలు తీసుకోవడంతో మాతృభాష సజీవంగా, జీవనదిలా ప్రజల నాలుకల్లోంచి గళగళ పారుతుంది. మాతృభాషను మన ఆత్మగా గౌరవిద్దాం, అమ్మ మాటలను తేనెల మూటలుగా ఆదరిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడంలోనూ, గ్రామాలను మరింత సుసంపన్నం చేయడంలోనూ విద్యార్థులు, యువత పాత్ర కీలకం: శ్రీతోమర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:జైపూర్ లోని చౌదరి చరణ్ సింగ్ నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ (సిసిఎస్-ఎన్ఐఎఎం), అగ్రి ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ కు చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అగ్రి బిజినెస్ మేనేజ్ మెంట్ నాలుగో స్నాతకోత్సవాన్ని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈ రోజు ముఖ్య అతిథిగా ప్రారంభించారు. కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ తోమర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం లో ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం వివిధ పథకాల ద్వారా నిర్విరామంగా

పయత్నాలు చేస్తోందన్నారు. దేశంలో వ్యవసాయ రంగానికి మరిన్ని ప్రయోజనాలు చేకూర్చడానికి, గ్రామాలను మరింత సుభిక్షంగా మార్చడానికి, వ్యవసాయంతో సంబంధం ఉన్న విద్యార్థులు, యువత కూడా నిర్మాణాత్మక సహకారం అందించాలని అన్నారు. నియామ్ లో 60 సీట్లను పెంచుతామని, హాస్టల్ లో తప్పనిసరిగా ఉండాలన్న నిబంధనను రద్దు చేస్తామని తోమర్ ప్రకటించారు.

కేంద్ర మంత్రి శ్రీ తోమర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగం ప్రధానమైనదని, ఈ రంగం పట్ల ప్రతి ఒక్కరి ఆసక్తి పెరగాలని, యువత కూడా వ్యవసాయ రంగం వైపు ్న అనేది నిరంతర కృషి . అలాగే ఆకర్షితులవ్వాలని, ఇది మనందరి బాధ్యత అని అన్నారు. "వ్యవసాయ రంగంలో జీవనోపాధి ఉంది, రైతుల దేశభక్తి కూడా ఉంది, వ్యవసాయ ఉత్పత్తి లేకపోతే అంతా ఆగిపోతుంది. వ్యవసాయ రంగంలో అనేక సవాళ్లు ఉన్నాయి. వాటిని కేంద్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రాష్ట్రాల సహకారంతో విజయవంతంగా పరిష్కరించేందుకు ముందుకు వెడుతోంది" అన్నారు. లాభసాటి పంటల వైపు అడుగులు వేయడం, పంటల వైవిధ్యం, ఉత్పత్తుల అమ్మకాల్లో దళారుల నిర్మూలన వంటి అనేక సవాళ్లను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తునట్లు చెప్పారు.

వ్యవసాయ రంగంలో శాస్త్రవేత్తలు ఎంతో కృషి చేశారని, రైతుల అలుపెరగని కృషితో పాటు, ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు అనుకూల విధానాల వల్ల వ్యవసాయంలో అపూర్వ పురోగతి సాధించామని శ్రీ తోమర్ అన్నారు. "అత్యధిక వ్యవసాయోత్పత్తుల పరంగా, భారతదేశం నేడు ప్రపంచంలో నంబర్ వన్ లేదా రెండవ స్థానంలో ఉంది, దీనిని మనమందరం కలిసి అగ్రగామిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. భారతదేశం నుండి ఆహార ధాన్యాల కోసం గురించి ప్రపంచం చాలా ఆశలు పెట్టుకుంది, మనం వాటిని నెరవేరుస్తున్నాము. భవిష్యత్తులో కూడా రైతుల కృషి, ప్రభుత్వ కృషి కూడా ఏమాత్రం తగ్గడం లేదు. జీవనోపాధికి ఉద్యోగాలు అవసరం, కానీ అదే సమయంలో వ్యవసాయ రంగాన్ని మెరుగుపరచడం కూడా అవసరం, ఎందుకంటే దేశ జనాభాలో 56 శాతం మంది దానిపై ఆధారపడి ఉన్నారు" అని శ్రీ తోమర్ పేర్కొన్నారు.

ప్రస్తుతాన్ని అందంగా మార్చడమే కాకుండా, వందేళ్ల స్వాతంత్ర సంవత్సరాన్ని జరుపుకునే నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని ప్రధాన మంత్రి శ్రీ మోదీ పదే పదే చెప్పడాన్ని శ్రీ తోమర్ ప్రస్తావిస్తూ, ఇది భారత దేశానికి ఒక బంగారు, చారిత్రాత్మక అవకాశం అని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత కొత్త తరంపై ఉందని అన్నారు. 2047లో దేశ భవిష్యత్తు ప్రపంచానికి భారత్ దిక్సూచిగా నిలిచేలా ఉండాలని, ఈ దిశగా ప్రధాని మోదీ నాయకత్వంలో కార్యక్రమాలు, పథకాలు నిరంతరం రూపు దిద్దుకుంటున్నాయని చెప్పారు. రేపటి వరకు వేచి చూడటం వృధా అని, ఈ రోజు చేయగలిగిన పనిని మనం ఇప్పుడే చేయాలని కేంద్ర మంత్రి అన్నారు. అగ్రి స్టార్టప్స్ ను అభినందించిన తోమర్ దేశంలో చాలా మంచి ప్రయోగాలు జరిగాయని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చాక అన్ని రంగాల్లో కలిపి 32 స్టార్టప్ లు వచ్చాయి. దేశంలో స్టార్టప్ లను ప్రధాన మంత్రి శ్రీ మోదీ నిరంతరం ప్రోత్సహిస్తున్నారని, దీని వల్ల ఒక్క అగ్రి స్టార్టప్ ల సంఖ్య ఇప్పుడు 2,000కు పెరిగిందని, ఇతర రంగాలతో కలిపి 10,000కు పైగా స్టార్టప్ లు పనిచేస్తున్నాయని తెలిపారు. వాటి బలంతో భవిష్యత్తులో భారత్ ప్రపంచ గురువుగా ఎదుగుతుందన్నారు.

కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ చౌదరి కూడా ప్రసంగించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ రాంచరణ్ బోహ్రా, కల్నల్ రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్, రాజస్థాన్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మార్కెటింగ్ శాఖ సంయుక్త కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ రెగ్యులేషన్ డాక్టర్ విజయలక్ష్మి నాదెండ్ల స్వాగతోపన్యాసం చేశారు. నియామ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ మిట్టల్ ధన్యవాదాలు తెలిపారు.

స్నాతకోత్సవం సందర్భంగా పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా-అగ్రి బిజినెస్ మేనేజ్ మెంట్ విద్యార్థులకు డిప్లొమాలు, ప్రతిభావంతులైన విద్యార్థులకు పతకాలు అందజేశారు. నియామ్ ద్వారా శిక్షణ, నిధులు పొందిన స్టార్టప్ ల ఉత్పత్తులను కూడా శ్రీ తోమర్ ప్రారంభించారు, నిధుల చెక్కులను పంపిణీ చేశారు. స్టార్టప్ ఎగ్జిబిషన్, ప్రొడక్ట్స్ ప్రదర్శన కూడా నిర్వహించారు, ఇందులో నియామ్ ద్వారా శిక్షణ పొందిన, నిధులు సమకూర్చిన స్టార్టప్ లు పాల్గొన్నాయి.

ఈ సందర్భంగా స్టార్టప్ శిక్షణ, నిధుల్లో పనితీరు ఆధారంగా నియామ్ భాగస్వామ్య సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. శ్రీ కరణ్ నరేంద్ర అగ్రికల్చరల్ యూనివర్సిటీ, జాబ్నర్ కు ప్లాటినం అవార్డు, కటక్ (ఒడిశా) లోని నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ కు డైమండ్ అవార్డు, బీహార్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, సాబౌర్ ను గోల్డ్ అవార్డుతో సత్కరించారు. అగ్రి ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ వెబ్ సైట్ ను శ్రీ తోమర్ ప్రారంభించారు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ బిజినెస్ స్కూల్, స్మార్ట్ క్లాస్ రూమ్ లను ప్రారంభించారు ఇండో-జర్మన్ ప్రాజెక్ట్ స్టేటస్ రిపోర్ట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో నియాం కు చెందిన తొమ్మిది ప్రచురణలను కూడా విడుదల చేశారు.

నెల రోజుల పాటు కీలక భద్రత తనిఖీ కార్యక్రమాలు చేపట్టిన భారతీయ రైల్వే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:ఈ రోజు నుంచి నెల రోజుల పాటు కీలక భద్రత తనిఖీ కార్యక్రమాలను భారతీయ రైల్వే శాఖ నిర్వహిస్తుంది, రైళ్లు పట్టాలు తప్పడాన్ని నివారించడం, ప్రమాద సమయంలో సందేశాలు పంపడం (ఎన్ పీ ఏడీ), ఇతర రకాల ప్రమాదాలను అరికట్టడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రమాదాలు లేదా అసాధారణ సంఘటనలను నిరోధించడానికి వివిధ విభాగాలు, లాబీలు, నిర్వహణ కేంద్రాలు, పని ప్రదేశాలు వంటి వాటికి వెళ్లి నిర్దేశించిన సురక్షిత నిర్వహణ పద్ధతులు ఉన్నాయో, లేదో తనిఖీ చేయాలని, సరైన పని విధానాలు అమలయ్యేలా సమీక్షించాలని రైల్వే బోర్డు, ప్రాంతీయ రైల్వే, డివిజన్లకు చెందిన సీనియర్ అధికారులకు ఆదేశాలు అందాయి. రైలు డ్రైవర్లు సిగ్నలింగ్, బ్రేకింగ్ పద్ధతులు పాటించడం; వేగ పరిమితులను పాటించడం; ట్రాక్ మెషీన్లు/టవర్ వ్యాగన్ల ఆపరేటర్లకు కౌన్సెలింగ్; పని ప్రాంతంలో రక్షణ; పని ఎగవేతలను నివారించడం వంటి వాటికి ఈ కార్యక్రమంలో ప్రాధాన్యత ఇచ్చారు. సెక్షన్/లాబీ/నిర్వహణ కేంద్రాలు/పని ప్రాంతాల్లో కార్యకలాపాలు/నిర్వహణ/పని విధానాలను గమనించడానికి, సిబ్బందితో మాట్లాడడానికి తగినంత సమయం వెచ్చించాలని అధికారులకు సూచనలు అందాయి.

సరైన, తప్పుడు పని విధానాల గురించి సిబ్బందికి వివరించాలని, క్షేత్ర సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారాలు సూచించాలని ఉన్నతాధికారులకు సూచనలు అందాయి.

గుజరాత్‌లోని హజీరా రేవు నుంచి సాగర్ పరిక్రమ ఫేజ్-3 ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: సాగర్ పరిక్రమ ఫేజ్-3 ను గుజరాత్ లోని హజీరా పోర్టు నుంచి కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాలా ఈరోజు ప్రారంభించారు.హజీరాలో ప్రారంభమైన కార్యక్రమం మహారాష్ట్ర తీర ప్రాంతాలు అయిన సత్పతి, వసాయి, వెర్సోవా మీదుగా సాగి ముంబైలోని సాజన్ డాక్ వద్ద ముగుస్తుంది.

కేంద్ర ప్రభుత్వ మత్స్యశాఖ, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ, జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు, గుజరాత్ ప్రభుత్వ మత్స్యశాఖ, మహారాష్ట్ర ప్రభుత్వ మత్స్య శాఖ కమిషనర్, ఇండియన్ కోస్ట్ గార్డ్, ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా, గుజరాత్ మారిటైమ్ బోర్డు, మత్స్యకారుల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

కేంద్ర మత్స్య శాఖ కార్యదర్శి శ్రీ జతీంద్ర నాథ్ స్వైన్, కార్యదర్శి, కేంద్ర ప్రభుత్వ మత్స్యశాఖ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ, జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు, గుజరాత్ ప్రభుత్వ మత్స్యశాఖ, మహారాష్ట్ర ప్రభుత్వ మత్స్య శాఖ కమిషనర్, ఇండియన్ కోస్ట్ గార్డ్, ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు, మత్స్యశాఖ ప్రతినిధులు, చేపల పెంపకం దారులు, పారిశ్రామికవేత్తలు, భాగస్వాములు, వృత్తి నిపుణులు, అధికారులు, దేశవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు సాగర్ పరిక్రమ కార్యక్రమంలో పాల్గొంటారు.

(1) కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ మత్స్య సంబంధిత వివిధ పథకాలు, కార్యక్రమాల వివరాలను మత్స్యకారులు, తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు, సంబంధిత వర్గాలకు అవగాహన కల్పించి ప్రచారం చేయడం, (2) ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తిగా మత్స్యకారులు, చేపల పెంపకం దారులు, సంబంధిత భాగస్వాములం దరికీ సంఘీభావం తెలపడం (తితితి) దేశ ఆహార భద్రత కోసం సముద్ర మత్స్య వనరుల వినియోగం, మత్స్యకారులకు జీవనోపాధి కల్పించే అంశాల మధ్య సమతుల్యత సాధించడం (4) సముద్ర పర్యావరణ వ్యవస్థ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ బాధ్యతాయుతమైన చేపల పెంపకాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా 'సాగర్ పరిక్రమ' అమలు జరుగుతుంది. గుజరాత్ రాష్ట్రంలో 'సాగర్ పరిక్రమ' మొదటి దశ కార్యక్రమం అమలు జరిగింది. 2022 మార్చి 5 న మాండ్వి లో ప్రారంభమైన 'సాగర్ పరిక్రమ' 2022 మార్చి 6న పోర్బందర్ లో ముగిసింది.సాగర్ పరిక్రమ రెండో దశ 2022 సెప్టెంబర్ 22న మంగ్రోల్ లో ప్రారంభమై వెరావల్ వరకు సాగింది. 2022 సెప్టెంబర్ 23 న ముల్ ద్వారకా వద్ద ముగిసింది. 'సాగర్ పరిక్రమ' మూడవ దశ కార్యక్రమం ఈ రోజు అంటే 19 ఫిబ్రవరి 2023 న గుజరాత్లోని సూరత్ లో ప్రారంభమయ్యింది. 2023 ఫిబ్రవరి 21 న ముంబైలో సాజన్ డాక్ వద్ద ముగుస్తుంది.

దేశ ఆహార భద్రత కోసం సముద్ర మత్స్య వనరుల సక్రమ వినియోగం, మత్సకారులకు జీవనోపాధి కల్పించి, సముద్ర పర్యావరణ వ్యవస్థ రక్షణ, మత్స్యకారుల మధ్య తారతమ్యాలు పరిష్కరించడానికి సాగర్ పరిక్రమ కార్యక్రమం దృష్టి సారిస్తుంది. మత్సకారుల మధ్య అంతరాలను నివారించడానికి, మత్స్యకారుల ఆకాంక్షలను నెరవేర్చడానికి సాగుతున్న కృషి, మత్స్యకార గ్రామాల అభివృద్ధి, పర్యావరణ వ్యవస్థ ద్వారా సుస్థిర బాధ్యతాయుతమైన అభివృద్ధి సాధించడానికి ఫిషింగ్ హార్బర్లు, ల్యాండింగ్ సెంటర్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, అభివృద్ధి చేసే అంశాలు 'సాగర్ పరిక్రమ' దృష్టి పెడుతుంది.

గుజరాత్, దయ్యూ, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, అండమాన్ నికోబార్, లక్ష దీవుల నుంచి ముందుగా నిర్ణయించిన సముద్ర మార్గం ద్వారా అన్ని కోస్తా రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలలో సాగర్ పరిక్రమ కింద కార్యక్రమాలు నిర్వహిస్తారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని గ్రామీణ ప్రాంతాల్లోని మత్స్యకారుల అభివృద్ధి, మత్స్యకారుల జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి, మరికొన్ని జీవనోపాధి అవకాశాలను సృష్టించడానికి 'సాగర్ పరిక్రమ' ద్వారా సమగ్ర విధానానికి రూపకల్పన చేస్తారు.

సాగర్ పరిక్రమ ఫేజ్-3 పై ఈ రోజు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాల నిర్వహించిన విలేకరుల సమావేశంలో మత్స్యకార నాయకులు శ్రీ వెల్జీభాయ్ మాసాని, మాజీ ఎమ్మెల్యే శ్రీ భరత్ భాయ్ పాండి, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఎన్ఎఫ్డీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సి.సువర్ణ , కేంద్ర మత్స్య శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ. సాగర్ మెహ్రో, గుజరాత్ ప్రభుత్వ డైరెక్టర్ శ్రీ ఐఏఎస్ నితిన్ సంఘ్వాన్. కూడా పాల్గొన్నారు.

మత్స్య రంగంలో సాధించిన ప్రగతిని, మత్స్యకారుల అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలను శ్రీ పురుషోత్తం రూపాల తెలిపారు. దేశంలోని మొత్తం సముద్ర చేపల ఉత్పత్తిలో 16.67 శాతం భాగస్వామ్యంతో గుజరాత్ సముద్ర చేపల ఉత్పత్తిలో అగ్రగామి గా ఉందన్నారు. సముద్ర చేపల ఉత్పత్తిలో భారతదేశం లో ఆరో స్థానంలో ఉన్న మహారాష్ట్రలో 4.33 లక్షల టన్నుల మత్స్య సంపద ఉత్పత్తి అవుతున్నదని శ్రీ రూపాల వివరించారు. 2021 లో భారతదేశంలో 3.71 మిలియన్ టన్నుల మత్స్య సంపద ఉత్పత్తి అయ్యిందన్నారు. సాగర్ పరిక్రమ వంటి కార్యక్రమాల ద్వారా మత్స్యకారులకు అవగాహన కల్పించి చిన్న తరహా మత్స్యకారులు వారి ప్రయోజనాలకు తగిన ప్రాముఖ్యతతో సుస్థిర అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, కరపత్రాల పంపిణీ, ప్రాంతీయ భాషల్లో అవగాహన ప్రచారం నిర్వహించడం, వార్తాపత్రిక కథనాలు, ప్రకటనలు వంటి సామూహిక, వ్యక్తిగత విస్తరణ కార్యక్రమాలు నిర్వహించి మత్స్యకారులు, చేపల పెంపకందారులకు కెసిసి సౌకర్యాలు అందించడానికి మత్స్యశాఖ కృషి చేస్తుందన్నారు.

తీరప్రాంత సమస్యలు, మత్స్యకారుల సమస్యలు తెలుసుకునేందుకు మత్స్యకారులు, చేపల పెంపకం దారులతో నేరుగా సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న దూరదృష్టితో కూడిన విధాన వ్యూహాన్ని ప్రతిబింబించే కార్యక్రమం సాగర్ పరిక్రమ. మొదటి మరియు రెండవ దశ కార్యక్రమాలతో కృత్రిమ దిబ్బలు, సముద్రంలో చేపల పెంపకం లాంటి అనేక ఇతర అసంఖ్యాక ప్రయోజనాలు కలిగాయి.

జో బైడన్ ఉక్రెయిన్‌లో ఆకస్మిక పర్యటన -ఘన స్వాగతం పలికిన జెలెన్స్కీ..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: అమెరికా అధ్యక్షుడు జో బైడన్ నేడు ఉక్రెయిన్ లో ఆకస్మికంగా పర్యటించారు..

ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అమెరికా అధ్యక్షుడు తన ప్రత్యేక విమానంలోకీవ్ లో ల్యాండయ్యారు.. ఆయనకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సతీ సమేతంగా ఘనస్వాగతం పలికారు..

అనంతరం ఈ ఇద్దరు నేతలు వివిధ అంశాలపై రెండు గంటల పాటు చర్చలు జరిపారు.. ఈ నెల 24వ తేదికి రష్యా యుద్ధం ప్రకటించి ఏడాది కావస్తున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.. ఈ సందర్భంగా బైడెన్ వరుస ట్వీట్లు చేశారు. చిన్నదేశమైన ఉక్రెయిన్ ను ఆక్రమించుకోవాలనే పుతిన్ కల నెరవేరదని పేర్కొన్నారు.. ఉక్రెయిన్ లో ప్రజాస్వామ్య పరిరక్షణకు తనతో పాటు నాటో దేశాలు అండగా ఉంటామని చెప్పారు..

శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ఏపీ గవర్నర్ దంపతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సుప్రవ హరిచందన్ దంపతులు ప్రసిద్ధ శైవక్షేత్రమైన శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం విజయవాడ నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో శ్రీశైలం చేరుకున్న గవర్నర్ తొలుత రత్న గర్భగణపతి స్వామి వారిని దర్శించుకుని హారతిని అందుకున్నారు. శ్రీమల్లికార్జునస్వామివారిని దర్శించుకుని రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లికా గుండంలో (సరస్వతీ నదీ అంతర్వాహిని) ప్రతిబింబించే ఆలయ విమాన గోపురాన్ని దర్శించుకున్నారు. అనంతరం భ్రమరాంబాదేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ కుటుంబ సభ్యులను అర్చక స్వాములు, వేద పండితులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డి వారి చక్రపాణి రెడ్డి, దేవస్థానం ఈఓ లవన్నలు శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదాలు, శ్రీస్వామి అమ్మవార్ల జ్ఞాపికను గవర్నర్ దంపతులకు అందచేశారు. తొలుత శ్రీశైలం గంగాధర మండపం చేరుకున్న రాష్ట్ర గవర్నర్ కుటుంబ సభ్యులకు అర్చకస్వాములు, వేదపండితులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గురుమహంతు ఉమామహేష్, ఎం. విజయలక్ష్మి, ఎ.లక్ష్మీ సావిత్రి, మేరాజోత్ హనుమంత నాయక్, డా.కనకదుర్గ, ప్రత్యేక ఆహ్వానితులు తన్నీరు ధర్మరాజు, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లలో టీడీపీ సానుభూతిపరులు ఉంటే తక్షణమే తొలగిస్తాం

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కీలక వ్యాఖ్యలు

ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాలంటీర్ల లో టీడీపీ సానుభూతిపరులు ఉంటే వారిని తక్షణమే తొలగిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన సమయంలో టీడీపీ సానుభూతివరులకు కూడా వాలంటీర్లగా అవకాశం కల్పించామన్నారు. వారు మారతారేమోనని వేచిచూశామన్నారు. కానీ వారిలో ఎటువంటి మార్పు రాలేదన్

ఉత్సాహంగా వైద్యుల క్రికెట్ పోటీ.. విజేతగా నార్త్ ఆంధ్ర జట్టు

ఒంగోలు ఫిబ్రవరి 20 : ఆర్థోపెడిక్ వైద్యుల రాష్ట్ర స్థాయి క్రికెట్ ప్రీమియర్ లీగ్ 2 పోటీలు ఉత్సాహంగా ఒంగోలులో రెండు రోజులు పాటు నిర్వహించారు. ఈ నేపథ్యంలో విజేతగా నార్త్ ఆంధ్ర జట్టు నిలిచింది. ఆర్థోపెడిక్ సర్జన్స్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఒస్సాప్) ఆధ్వర్యంలో ప్రకాశం ఆర్థోపెడిక్ అసోసియేషన్ సహకారంతో ఒస్సాప్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ -2 క్రికెట్ మ్యాచ్ రెండవ రోజు ఒంగోలు శర్మ కాలేజి క్రికెట్ మైదానంలో ఉత్సాహంగా ముగిసాయి. ఉదయం మొదటగా గుంటూరు, ప్రకాశం జట్ల మధ్య మ్యచ్ జరగగా ప్రకాశం జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా, గుంటూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 117 పరుగులు చేయగా, తరువాత బ్యాటింగ్ కు దిగిన ప్రకాశం ఎముకల వైద్యుల జట్టు 12 ఓవర్లకే లక్ష్యాన్ని ఛేదించి 3 వికెట్లకు 118 పరుగులు చేసి విజయాన్ని కైవసం చేసుకుంది. కాగా ప్రకాశం జట్టు కెప్టెన్ డా.జీవన్ ఆల్రౌండ్ ప్రతిభ చూపి 62 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్నారు. సాయంత్రం ఫైనల్ మ్యాచ్ నార్త్ ఆంధ్ర ఆర్థోపెడిక్ అసోసియేషన్, ప్రకాశం ఆర్థోపెడిక్ అసోసియేషన్ జట్ల మధ్య హోరాహోరీ గా జరిగింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నార్త్ ఆంధ్ర జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 160 పరుగులు చేయగా, తరువాత బ్యాటింగ్ కు దిగిన ప్రకాశం జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులు చేసింది. టోర్నమెంట్ విజేతగా నార్త్ ఆంధ్ర ఆర్థోపెడిక్ అసోసియేషన్ జట్టు నిలవగా రన్నరప్ గా ప్రకాశం జట్టు నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్, బెస్ట్ బ్యాట్స్ మెన్ అవార్డు డా.జీవన్ గెలుచుకోగా, బెస్ట్ బౌలర్ అవార్డ్ డా.ఆదర్శ్ గెలుచుకున్నారు. ఒస్సాప్ క్రికెట్ లీగ్ సీజన్ 2 అధ్యక్షులైన డా.మాల్యాద్రి నాయుడు , సెక్రెటరీ డా.రావిపాటి జయ శేఖర్ పర్యవేక్షణలో ఈ క్రికెట్ పోటీని నిర్వహించారు. ఈ మ్యాచ్ లలో ప్రకాశం, నార్త్ ఆంధ్ర (విశాఖపట్నం), గుంటూరు జిల్లాల ఆర్థోపెడిక్ వైద్యుల జట్లు ఉత్సాహంగా పాల్గొని క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎముకల వైద్యులు డాక్టర్ చాపల వంశీ కృష్ణ, డాక్టర్ ఆనంద్, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

2వ ఖేలో ఇండియా మహిళల హాకీ లీగ్ అండర్-21 మొదటి రోజు భారీ విజయం సాధించిన సాయ్, ప్రీతమ్ శివాచ్ జట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:2వ ఖేలో ఇండియా ఉమెన్స్ అండర్ 21 లీగ్ ఆదివారం న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియంలో ప్రారంభమయింది. అర్జున అవార్డు గ్రహీత అలాగే 1964 ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ (ట్రిపుల్ ఒలింపియన్) శ్రీ హర్బిందర్ సింగ్ మరియు అర్జున అవార్డు గ్రహీత డబుల్ ఒలింపియన్ శ్రీ దేవేష్ చౌహాన్‌లు ట్రోఫీలను ఆవిష్కరించారు.

ఈరోజు జరిగిన మొత్తం రెండు మ్యాచ్‌ల్లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏ జట్టు 13-0తో సెల్యూట్ హాకీ అకాడమీని ఓడించగా, ప్రీతమ్ శివాచ్ హాకీ అకాడమీ 11-0తో హెచ్ఐఎం హాకీ అకాడమీని ఓడించింది.

2వ ఖేలో ఇండియా ఉమెన్స్ హాకీ లీగ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన హర్బిందర్ సింగ్..మూడు ఒలింపిక్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడంతో పాటు హాకీ ఇండియా జాతీయ సెలక్షన్ కమిటీ సభ్యుడి కూడా ఉన్నారు. భారత ప్రభుత్వం మహిళల హాకీ లీగ్‌ను నిర్వహించడం చాలా అభినందనీయమైన ప్రయత్నమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ ఖేలో ఇండియా లీగ్‌ల నుండి రాబోయే రోజుల్లో భారతదేశానికి ఆడ్డంతో పాటు ఒలింపిక్స్‌లో పతకాలు గెలుపొందగల మంచి క్రీడాకారులు రూపుదిద్దుకుంటారని చెప్పారు.

శాస్త్రీయ చర్చా గోష్ఠి 'నోటో సైంటిఫిక్ డైలాగ్ 2023' నిర్వహించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:అవయవ దానం, కణజాల మార్పిడి పై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈరోజు నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్ప్లాంట్ ఆర్గనైజేషన్ (నోటో) సైంటిఫిక్ డైలాగ్ 2023 ను నిర్వహించింది. ప్రాణాలు రక్షించడానికి అవసరమైన అవయవ, కణజాల మార్పిడి రంగంలో వస్తున్న మార్పులు, ఉత్తమ పద్ధతులపై అన్ని వర్గాల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు సేకరించడానికి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ మాట్లాడుతూ అవయవ, కణజాల మార్పిడిలో అన్ని వర్గాల్లో సానుకూల దృక్పథం కనిపిస్తోందని అన్నారు. కోవిడ్ తర్వాత దేశంలో అవయవ దాన కార్యకలాపాలు పుంజుకున్నాయన్నారు. తొలిసారిగా దేశం ఒక సంవత్సరం (2022)లో 15,000 కి మించి అవయవ దానాలు జరిగాయన్నారు. అవయవ దానం, కణజాల మార్పిడి 27 శాతం వార్షిక వృద్ధి నమోదు చేసిందని శ్రీ రాజేష్ భూషణ్ తెలిపారు.

అవయవ దానం, కణజాల మార్పిడి కోసం తిరిగి అమర్చడం, సమాచారం, వృత్తి నైపుణ్యం ఎక్కువ చేసే అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంటుందని శ్రీ రాజేష్ భూషణ్ అన్నారు.ప్రస్తుతం అమలులో ఉన్న వ్యవస్థ, , మార్గదర్శకాలను నవీకరించాల్సిన అవసరం ఉందని శ్రీ భూషణ్ పేర్కొన్నారు. "జాతీయ స్థాయిలో నాటో, రాష్ట్ర స్థాయిలో ఎస్ఓటిఓలు , ప్రాంతీయ స్థాయిలో ఆర్ఓటిఓలు వంటి వివిధ పాలన వ్యవస్థలు పనిచేస్తున్నాయి. అయితే, ఈ వ్యవస్థల పనితీరు మరింత మెరుగుపడాల్సి ఉంది. దీనికోసం చర్యలు అమలు జరగాలి." అని అన్నారు.

నూతన మార్గదర్శకాలు, నివాస ఆవశ్యకతను తొలగించడం వంటి మార్పుల పట్ల శ్రీ భూషణ్ హర్షం వ్యక్తం చేశారు. దేశంలో అందుబాటులో ఉన్న సాంకేతిక మానవ వనరుల హేతుబద్ధ వినియోగం, వృత్తి నైపుణ్యాలు పెంపొందించడం, శిక్షణ కార్యక్రమాలు, మానవ వనరుల సమర్థ వినియోగం అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మౌలిక సదుపాయాలు, ప్రాంతీయ సంరక్షణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

దేశంలో జనాభా తో పాటు వృద్ధుల జనాభా కూడా పెరుగుతున్నదని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి సమాచార, అవగాహన వ్యూహాలను నవీకరించడం ముఖ్యమన్నారు. దీనివల్ల అవయవ దానం పట్ల అవగాహన ఉన్నవారు అవయవాలను దానం చేయడానికి ముందుకు వస్తారని పేర్కొన్నారు. శిక్షణా కార్యక్రమాలు, కొత్తగా రూపొందించిన కోర్సులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, స్థానిక భాషల పట్ల అవగాహన ఉన్న నిపుణుల కోసం డిజిటల్ విధానంలో పునఃశ్చరణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. శిక్షణ కార్యక్రమాలతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం, అవగాహనతో పాటు స్థానిక భాగస్వాములు, స్వచ్ఛంద సంస్థలతో (ఎన్జీవోలు) భాగస్వామ్యం కావాలన్నారు. దీనివల్ల సమాచారం విస్తృతంగా ప్రసారం అవుతుందని అవయవ దానం చేయడానికి ప్రజలు ముందుకు వస్తారని శ్రీ భూషణ్ అన్నారు.

వైద్య సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని శ్రీ రాజేష్ భూషణ్ స్పష్టం చేశారు. "640 కి పైగా వైద్య ఆస్పత్రులు, కళాశాలలు ఉన్నప్పటికీ అవయవ మార్పిడి కొన్ని ఆసుపత్రులకు మాత్రమే పరిమితమైన ప్రత్యేక సేవగా మిగిలిపోయింది. శస్త్రచికిత్సలు, అవయవ దానం, కణజాల మార్పిడి చేపట్టడానికి అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్న వైద్య సంస్థల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. అందువల్ల, దేశంలో శస్త్రచికిత్సలు/మార్పిడిని పెంచడానికి ఆరోగ్య సంరక్షణ నిపుణుల కోసం అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి." అని శ్రీ రాజేష్ భూషణ్ అన్నారు. అధిక కేసుల లోడ్ ఉన్న సంస్థలను గుర్తించి వాటిని నెట్ వర్క్ నాట్ ప్రోగ్రామ్ పరిధిలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదింపులు, చర్చలు అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ)కు దారితీస్తాయని, తత్ఫలితంగా రాష్ట్ర, ప్రాంతీయ స్థాయిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఈ ప్రత్యేక సేవలు అందించవచ్చని ఆయన అన్నారు.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి వి.హెకాలి జిహిమేమి జాతీయ అవయవ మార్పిడి కార్యక్రమం (ఎన్ఓటీపీ) కింద పెరిగిన సామర్థ్యాల గురించి, 24x7 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్, నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్ప్లాంట్ రిజిస్ట్రీ, వెబ్ సైట్ వంటి అందుబాటులో ఉన్న సౌకర్యాల వివరాలు తెలియజేశారు.

ఈ సదస్సులో నోటో డైరెక్టర్ డాక్టర్ రజనీష్ సెహై, సఫ్దర్‌జంగ్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ బీఎల్ షెర్వాల్, సీనియర్ అధికారులు, వైద్య రంగ నిపుణులు, హెల్త్ కేర్ నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

బెంగళూరులో ఫిబ్రవరి 22 నుంచి 25 తేదీల వరకు తొలి జి20 ఆర్థికమంత్రులు & కేంద్ర బ్యాంకు గవర్నర్లు, 2వ జి20 ఆర్థిక & కేంద్ర బ్యాంకు డిప్యూటీల సమావేశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:భారత అధ్యక్షతన జరుగుతున్న జీ 20 సమావేశాలలో తొలి ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంక్ గవర్నర్లు (ఎఫ్ఎంసిబిజి) సమావేశం 24-25 ఫిబ్రవరి, 2023లో కర్ణాటకలోని బెంగుళూరులో జరుగనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గవర్నర్ డాక్టర్ శక్తికాంతదాస్ ఈ సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షత వహిస్తారు.

జి20 ఎఫ్ఎంసిబిజి సమావేశానికి ముందుగా జి20 ఆర్థిక, కేంద్ర బ్యాంక్ డిప్యూటీల (ఎఫ్‌సిబిడి) సమావేశం 22 ఫిబ్రవరి, 2023న జరుగనుంది. ఈ సమావేశానికి ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ అజయ్ సేథ్, ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ మైకెల్ డి. పాత్రా కలిసి అధ్యక్షత వహిస్తారు.

జి20 ఎఫ్‌సిబిడి సమావేశాన్ని కేంద్ర సమాచార ద ప్రసార, యువ వ్యవహారాలు ద క్రీడల శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ ప్రారంభిస్తారు.

భారత అధ్యక్షతన జి 20 సమావేశాలలో తొలి జి20 ఎఫ్ఎంసిబిజి సమావేశంలో జి 20 సభ్య దేశాల ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంక్ గవర్నర్లు, ఆహ్వానిత సభ్యులు, అంతర్జాతీయ సంస్థల అధిపతులు పాలుపంచుకుంటారు. ఈ సమావేశానికి మొత్తం 72మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.

కొన్ని కీలకమైన అంతర్జాతీయ ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు అర్థవంతమైన, ఆచరణాత్మక విధానాలపై మంత్రులు, గవర్నర్ల మధ్య సార్థకమైన ఆలోచనల మార్పిడిని ప్రోత్సహించే విధంగా భారత్ అధ్యక్ష హోదాలో సమావేశ అజెండాను రూపొందించింది.

ఫిబ్రవరి 24-25వ తేదీలలో జరుగనున్న ఈ సమావేశం, 21వ శతాబ్దంలో ప్రపంచమంతా సమానంగా ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరించేందుకు మల్టీలేటరల్ డెవలప్‌మెంట్ బ్యాంకులను బలోపేతం చేయడం, బలమైన, సమ్మిళిత, నిలకడైన రేపటి నగరాలకు ఆర్థిక మద్దతు, సమ్మిళిత ఆర్థిక మద్దతు, ఉత్పాదక లాభాలను మరింత ముందుకు తీసుకువెళ్ళేందుకు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డిపిఐ)ను ఉపయోగించుకోవడం వంటి అంశాలను కవర్ చేస్తూ మూడు సెషన్లలో జరుగనున్నాయి. ఈ సెషన్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ ఆరోగ్యం, అంతర్జాతీయ పన్నులకు సంబంధించిన సమస్యలను కూడా కవర్ చేస్తాయి.

జి20 ఎఫ్ఎంసిబిజి సమావేశంలో జరుగనున్న చర్చలు 2023లో జి 20 విత్త మార్గానికి వివిధ పని ప్రవాహాల పై స్పష్టమైన ఆదేశానికి అందించేందుకు ఉద్దేశించబడ్డాయి.

ఈ సమావేశాల నేపథ్యంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, క్రిప్టో ఆస్తుల పై విధాన దృక్పథాలు, సీమాంతర చెల్లింపులలో జాతీయ చెల్లింపు వ్యవస్థల పాత్రపై సందర్శించే మంత్రులు, గవర్నర్లు, డిప్యూటీలు, ఇతర ప్రతినిధుల కోసం అనేక ఉప కార్యక్రమాలను రూపొందించారు.

భారతీయ వైవిధ్యభరితమైన వంటకాలను, సంస్కృతిని ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంక్ గవర్నర్లు, వారి ప్రతినిధి బృందాలకు ప్రదర్శించేందుకు రాత్రి భోజ్ పర్ సంవాద్, ప్రత్యేకంగా రూపొందించిన సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు.

జి20 సభ్య దేశాలు ఎదుర్కొంటున్న కొన్ని సవాళ్ళకు అందుబాటులో, కొలవదగ్గ పరిష్కారపై పని చేస్తున్న సాంకేతిక ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులతో ముచ్చటించేందుకు మంత్రులు, గవర్నర్లు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్)ను సందర్శించేందుకు వాక్ ది టాక్: పాలసీ ఇన్ యాక్షన్ (చెప్పింది ఆచరించుః ఆచరణలో విధానం) అనే ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు.

మంత్రులు, గవర్నర్, డిప్యూటీలు, ప్రతినిధి బృందాలను ఆహ్వానించేందుకు లోతైన సాంస్కృతిక మూలాలను కలిగి, వివిధ కళలు, చేతివృత్తులతో వైవిధ్య భరితమైన కళాత్మక వారసత్వాన్ని కర్ణాటక వ్యాప్తంగా భారతదేశ సుసంపన్నమైన సాంస్కృతిక ఒడిస్సీని ప్రదర్శించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శనలు కర్ణాటక సాంస్కృతిక పద్ధతులు, వారసత్వ కళాత్మక వైభవాన్ని ప్రతిబింబిస్తాయి.

ఫిబ్రవరి 26న కర్ణాటకలోని సుందరమైన ప్రకృతి దృశ్యాలను ప్రతినిధులు ఆస్వాదించే అవకాశాన్ని కల్పించేందుకు వారికి విహార యాత్రలలో ఎంపికలు అందిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్తు .. గిడుగు రుద్రరాజు

తిరుపతి, ఫిబ్రవరి 20:కాంగ్రెస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్ ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. సోమవారం బాలాజీ కాలనీలోని అంబేద్కర్ భవనం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో 100 సీట్లు గెలవడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం లిక్కర్, ఎర్ర చందనం, ఇసుక, భూ మాఫియాలతో రాష్ట్రంలో పరిపాలన సాగిస్తుందని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని సమస్తాగతంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాణ త్యాగాల నుంచి వచ్చిన పార్టీ అని ఈ పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని వివరించారు. కర్తవ్యం ఒక్కటే అందరం కలిసి పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్ద విప్లవమని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానుఫ్యాక్చరీ యూనిట్ లాంటిదని, కాంగ్రెస్ పార్టీ నుంచే జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు పోవడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉద్యోగస్తులు కూడా భద్రత కావాలని గవర్నమెంట్ ను కూడా కలవడం జరిగిందని తెలియజేశారు.

అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ నిర్వహించినప్పుడు ప్రజల నుంచి కూడా విశేష స్పందన లభించిందన్నారు. 4000 కిలోమీటర్లు భారత్ జోడో యాత్రను దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం 2004 నుంచి 14వ సంవత్సరం వరకు ప్రజలకు చేసినటువంటి అభివృద్ధి సంక్షేమాన్ని విస్తృతంగా గ్రామీణ స్థాయి నుంచి ప్రచారం చేయడం.. ఇటీవల కూడా ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సారథ్యంలో వివిధ ప్రాంతాల్లో కూడా సభలు, సమావేశాలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలన వచ్చిన తర్వాత వాలంటరీ వ్యవస్థను తీసుకుని వచ్చి రాజకీయ నాయకులకు విలువలు లేకుండా చేయడం జరిగిందన్నారు. తమకు రాజకీయ ప్రత్యర్థి జగన్మోహన్ రెడ్డి అన్నారు. నియంత్రణ పాలనకు ప్రజలు దొంగలే అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని విభజించి ఆదాని అనే వ్యక్తికి, కార్పొరేట్ మాఫియా తయారు చేశారన్నారు. ఆదాని మీద పార్లమెంట్ కమిటీ వేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి మేయప్ప, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పోచం రెడ్డి రాకేష్ రెడ్డి, జంగా గౌతమ్, మాజీ ఎంపీ డాక్టర్ చింతా మోహన్, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి గోపి, ప్రమీలమ్మ, రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రటరీ సుబ్బరామయ్య , శ్రీనివాసరెడ్డి, పూల చంద్రశేఖర్, శాంతి యాదవ్ పాల్గొన్నారు.

2024 లోక్‌సభ ఎన్నికలకు ఏక్‌నాథ్ శిండేతో కలిసి వెళ్తాం: అమిత్ షా

కోల్హాపూర్ ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మహారాష్ట్ర కోల్హాపూర్‌లో జరిగిన బీజేపీ విజయ్ సంకల్ప్ సభలో కేంద్ర హోం మంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్ షా ప్రసంగిస్తూ కీలక ప్రకటన చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ఏక్‌నాథ్ శిండేతో కలిసి వెళ్తామని స్పష్టం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ప్రతిపక్షాలన్నీ ఏకమౌతున్నాయని షా ఆరోపించారు. అయితే మోదీనిఓడించడం ఎవరి తరమూ కాదన్నారు. బీజేపీ సమృద్ధ భారత నిర్మాణం చేస్తుందన్నారు. రాబోయేవి మోదీని తిరిగి గెలిపించే ఎన్నికలు మాత్రమే కావని, సమృద్ధ భారత్ నిర్మాణం కోసం జరుగుతున్న ఎన్నికలని షా చెప్పారు. బీజేపీ ఆధునిక, సాంస్కృతిక భారత్‌ను నిర్మిస్తుందని చెప్పారు.2014కు ముందు ప్రతి మంత్రీ తనను తాను ప్రధానిగా భావించుకునేవారని, అవినీతి తీవ్రంగా ఉండేదని షా ఆరోపించారు. ఉగ్రవాదులు రెచ్చిపోతున్నా చోద్యం చూస్తుండిపోయేవారని షా గత పాలకులను ఎద్దేవా చేశారు. 2014కు ముందు శాంతి భద్రతల పరిస్థితి దారుణంగా ఉండేదని ఆయన వాపోయారు.శివాజీ జయంతి వేళ అమిత్ షా శివాజీ సాహసాలను కొనియాడారు. భారతమాత బానిస శృంఖలాలను తెంచేందుకు శివాజీ విరోచితంగా పోరాడారని షా కీర్తించారు.సభలో షా ప్రధాని మోదీ పాలనాతీరుపై ప్రశంసలు కురిపించారు. మోదీ హయాంలో రక్షణ, విదేశీ నీతి అత్యంత ప్రభావవంతంగా ఉందని షా చెప్పారు.కొందరు అధికారం కోసం సిద్ధాంతాలు వదిలిపెట్టారంటూ అమిత్ షా శివసేన ఉద్ధవ్ వర్గం అధినేత ఉద్ధవ్ ఠాకరేపై విరుచుకుపడ్డారు. గత ఎన్నికల్లో కలిసి పోటీచేసి అధికారం కోసం తమ ప్రత్యర్థులతో షా చేతులు కలపడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. అయితే ప్రస్తుతం విల్లు, బాణంతో అసలైన శివసేన మళ్లీ బీజేపీతో కలిసిపోయిందని షా చెప్పారు.ఎన్నికల సంఘం) నిన్న శివసేన ఉద్ధవ్ వర్గం నేత ఉద్ధవ్ ఠాకరే కు షాకిచ్చింది. శివసేన పార్టీ పేరును, గుర్తును ఏక్‌నాథ్ శిండే వర్గానికి కేటాయించింది. శివసేన పార్టీ గుర్తు అయిన విల్లు, బాణం గుర్తును షిండేకు కేటాయిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. 2019లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన తరపున గెలిచిన 55 మందిలో 40 మంది షిండే వెంటే ఉన్నారు. మొత్తం ఎమ్మెల్యేలకు కలిపి 47,82,440 ఓట్లు పోలవగా, షిండే వర్గానికి చెందిన 40 మంది ఎమ్మెల్యేలకు 36,57,327 ఓట్లు దక్కాయి. మొత్తం ఓట్లలో 76 శాతం షిండే వర్గానికి దక్కగా ఉద్ధవ్ వర్గానికి చెందిన 15 మంది ఎమ్మెల్యేలకు 12 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. 2018లో శివసేన పార్టీ రాజ్యాంగంలో సవరణలను తమకు చూపించలేదని, అవి తమకు సమ్మతం కాదని ఎన్నికల సంఘం వ్యాఖ్యానించింది. 2019లో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 2019) శివసేన బీజేపీ పొత్తులో సీట్లు పంచుకుని అధికారం చేపట్టేందుకు కావాల్సిన స్థానాలు సంపాదించారు. బీజేపీకి ఎక్కువ స్థానాలు రావడంతో బాల్ ఠాకరే సమయంలోనే కుదిరిన పాత ఫార్ములా ప్రకారం ఎవరికి ఎక్కువ స్థానాలు వస్తే వారికే ముఖ్యమంత్రి పీఠమనే విషయానికి ఉద్ధవ్ తిలోదకాలిచ్చారు. కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి మహావికాస్ అఘాడి ఏర్పాటు చేసుకుని రెండున్నరేళ్లు మహారాష్ట్ర సీఎంగా కొనసాగారు. అయితే హిందుత్వ సిద్ధాంతాలపై ఉద్ధవ్ రాజీ పడటంతో ఆయన భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. సీఎం పదవి కోల్పోవడంతో పాటు మెజార్టీ శివసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు శివసేన ఎమ్మెల్యే షిండే జట్టులో చేరిపోయారు. ఉద్ధవ్ ఒంటరివారైపోయారు.

నెల రోజుల పాటు కీలక భద్రత తనిఖీ కార్యక్రమాలు చేపట్టిన భారతీయ రైల్వే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:ఈ రోజు నుంచి నెల రోజుల పాటు కీలక భద్రత తనిఖీ కార్యక్రమాలను భారతీయ రైల్వే శాఖ నిర్వహిస్తుంది, రైళ్లు పట్టాలు తప్పడాన్ని నివారించడం, ప్రమాద సమయంలో సందేశాలు పంపడం (ఎస్‌పీఏడీ), ఇతర రకాల ప్రమాదాలను అరికట్టడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రమాదాలు లేదా అసాధారణ సంఘటనలను నిరోధించడానికి వివిధ విభాగాలు, లాబీలు, నిర్వహణ కేంద్రాలు, పని ప్రదేశాలు వంటి వాటికి వెళ్లి నిర్దేశించిన సురక్షిత నిర్వహణ పద్ధతులు ఉన్నాయో, లేదో తనిఖీ చేయాలని, సరైన పని విధానాలు అమలయ్యేలా సమీక్షించాలని రైల్వే బోర్డు, ప్రాంతీయ రైల్వే, డివిజన్లకు చెందిన సీనియర్ అధికారు లకు ఆదేశాలు అందాయి. రైలు డ్రైవర్లు సిగ్నలింగ్, బ్రేకింగ్ పద్ధతులు పాటించడం; వేగ పరిమితులను పాటించడం; ట్రాక్ మెషీన్లు/టవర్ వ్యాగన్ల ఆపరేటర్లకు కౌన్సెలింగ్; పని ప్రాంతంలో రక్షణ; పని ఎగవేతలను నివారించడం వంటి వాటికి ఈ కార్యక్రమంలో ప్రాధాన్యత ఇచ్చారు. సెక్షన్/లాబీ/నిర్వహణ కేంద్రాలు/పని ప్రాంతాల్లో కార్యకలాపాలు/నిర్వహణ/పని విధానాలను గమనించడానికి, సిబ్బందితో మాట్లాడడానికి తగినంత సమయం వెచ్చించాలని అధికారులకు సూచనలు అందాయి. సరైన, తప్పుడు పని విధానాల గురించి సిబ్బందికి వివరించాలని, క్షేత్ర సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారాలు సూచించాలని ఉన్నతాధికారులకు సూచనలు అందాయి.

అథ్లెట్లకు విదేశీ శిక్షణ, పోటీల కోసం ఆర్థిక సహాయాన్ని క్లియర్ చేసిన ఎంఓసీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ (ఎవైఏఎస్) మిషన్ ఒలింపిక్ సెల్ (మిషన్ ఒలింపిక్స్ సెల్) ఫిబ్రవరి 15 ద 16వ తేదీల్లో 10 జూడోకాస్, 2 బ్యాడ్మింటన్ క్రీడాకారులు మరియు 3 ఫెన్సర్ల కోసం శిక్షణ మరియు పోటీల (గ్రాండ్ స్లామ్స్) కోసం ఆర్థిక సహాయాన్ని ఆమోదించింది. ఉజ్బెకిస్థాన్, జార్జియాలో 21 రోజుల పాటు 3 టాప్స్ డ

3వ ఇ-వేలంలో దేశవ్యాప్తంగా ఉన్న 620 డిపోల ద్వారా 11.72 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను అందిస్తున్న ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: దేశవ్యాప్తంగా 620 డిపోల ద్వారా 11.72 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను 3వ ఇ-వేలంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అందుబాటులో ఉంచుతోంది.

ఈ 3వ ఆ-వేలంలో ఎంజంక్షన్ ఇ పోర్టల్‌పై 17.02.2023 రాత్రి 10 గంటలవరకు నమోదు చేసుకున్న బిడ్డర్లను 22.02. 2023న జరుగనున్న ఇ-వేలంలో పాల్గొనేందుకు అనుమతిస్తారు. డిపాజిట్ చేసేందుకు, ఇఎండిని అప్‌లోడ్ చేసేందుకు 21.02.2023న మధ్యాహ్నం 2.30 గంటలవరకు గడువు ఉంది.

ఓఎంఎస్ఎస్ (డి) పథకం కింద దేశవ్యాప్తంగా గోధుమల రిజర్వు ధరను భారత ప్రభుత్వం సవరించింది. ప్రస్తుతం ఎఫ్ఎక్యూ గోధుమల సంచిత ధర క్వింటాలు రూ. 2150, యుఆర్ఎస్ గోధుమ ధర క్వింటాలు రూ. 2125గా ఉంటుంది. ఈ ధరలు దేశవ్యాప్తంగా వర్తిస్తాయి. దేశవ్యాప్తంగా గోధుమలు, గోధుమ పిండి ధరలను మరింతగా తగ్గించి, ఏకీకృత రిజర్వు ధరలతో గోధుమలు అందుబాటులో ఉంచేలా చూసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నూతన రిజర్వు ధరలు ఇ-వేలం ద్వారా గోధుమల మూడవ అమ్మకాలకు వర్తిస్తాయి. ఈ వేలాన్ని దేశవ్యాప్తంగా 22 ఫిబ్రవరి 2023, బుధవారం నాడు నిర్వహిస్తారు.

దేశంలో పెరుగుతున్న గోధుమ, గోదుమ పిండి ధరల సమస్యను మంత్రుల బృందం సూచన మేరకు పరిష్కరించేందుకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేంద్ర నిల్వల నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమ నిల్వలను ఓపెన్ మార్కెట్ సేల్ స్కీం (డొమెస్టిక్) కింద వివిధ మార్గాల ద్వారా మార్కెట్ లోకి విడుదల చేస్తోంది.

మొదటి, రెండవ ఇ-వేలం సందర్భంగా మొత్తం 12.98 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను విక్రయించగా, ఇందులో 8.96 ఎల్ఎంటిలను బిడ్డర్లు సేకరించిన ఫలితంగా గోధుమల, గోధుమ పిండి ధరలు తగ్గాయి.

దేశవ్యాప్తంగా ఏకీకృత రిజర్వు ధరలను భారత ప్రభుత్వం ప్రకటించడం అన్నది గోధుమలు, గోధుమ పిండి ధరలను కిందకు తెచ్చి వినియోగదారులకు లభ్ధి చేకూర్చనున్నది.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం -పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, ఫిబ్రవరి 20: (నేటినిజం ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్ర భుత్వం కృషి చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి పేర్కొన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామంలో ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ నిధుల ద్వారా 9.5 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి శంకుస్థాపన చెశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్వరాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడన్నారు. గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అధిక నిధులు కేటాయిస్తున్నారన్నారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో నిధులను సద్వనియోగం చేసుకొని అభివృద్ధి పనులను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కాసర్ల అనంత రెడ్డి, ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు,యూత్ మండలాధ్యక్షుడు గుడుగుల సతీష్, సర్పంచ్ సాగర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కందుకూరి సురేష్, తోడేటి బాలాజీ, సాగర్ రావు, రాకేష్, రాయమల్లు, కనకయ్య, మహేందర్, విజయ్, చంద్రయ్య, శ్రావణ్, సురేష్, సాగర్, సుధాకర్ రావు, రాజయ్య, లింగయ్య, బాపు, సామేల్, పాలకవర్గం, కుల సంఘాల నాయకులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత్, సింగపూర్ మధ్య ఫిబ్రవరి 21న రెండు దేశాల రియల్ టైమ్ పేమెంట్ సిస్టమ్స్ లింకేజీ ప్రారంభం : వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించనున్న ఇరు దేశాల ప్రధానులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, సింగపూర్ ప్రధాన మంత్రి శ్రీ లీ సియెన్ లూంగ్ 2023 ఫిబ్రవరి 21న ఉదయం 11 గంటలకు భారత దేశానికి చెందిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యుపిఐ) , సింగపూర్ కు చెందిన పే నౌ మధ్య సీమాంతర అనుసంధానం ప్రారం భాన్ని వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా వీక్షిస్తారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా (ఆర్ బి ఐ) గవర్నర్ శ్రీ శక్తికాం త దాస్, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్ (ఎంఎఎస్) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రవి మీనన్ ఈ కార్యక్ర మాన్ని ప్రారంభిస్తారు.

ఫిన్ టెక్ ఇన్నోవేషన్ కోసం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పర్యావరణ వ్యవస్థలలో ఒకటిగా భారత్ అవతరించింది. భారతదేశపు అత్యుత్తమ డిజిటల్ పేమెంట్స్నాస్ట్రక్చర్ గ్లోబలైజేషన్ ను నడిపించడంలో ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం కీలక పాత్ర పోషించింది. యుపిఐ ప్రయోజనాలు కేవలం భారతదేశానికి మాత్రమే పరిమితం కాకుండా, ఇతర దేశాలు కూడా దీని నుండి ప్రయోజనం పొందేలా చూసేందుకు ప్రధాన మంత్రి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.రెండు చెల్లింపు వ్యవస్థల అనుసంధానం రెండు దేశాల నివాసితులకు సీమాంతర చెల్లింపులను వేగంగా ,తక్కువ ఖర్చుతో బదిలీ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఇది సింగపూర్ లోని భారతీయ ప్రవాసులకు, ముఖ్యంగా వలస కార్మికులు ,విద్యార్థులకు తక్షణ, తక్కువ ఖర్చుతో డబ్బు బదిలీ సౌలభ్యం కల్పిస్తుంది.

రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్ట్‌కి బాంబు బెదిరింపు.. ఓ వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్, ఫిబ్రవరి 20:శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. హైదరాబాద్ ? చెన్నై విమానంలో బాంబు పెట్టామంటూ ఓ దుండగుడు ఫోన్ చేశాడు. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అప్రమత్తమైన ఎయిర్ పోర్టు అధికారులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలను నిర్వహించారు. తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువును గుర్తించలేదని అధికారులు తెలిపారు. మరోవైపు బెదిరింపు కాల్ చేసిన వ్యక్తి ఎయిర్ పోర్టులోనే ఉన్నట్టు ఇంటెలిజెన్స్ అధికారులు గుర్తించారు. చెన్నైలో సీనియర్ ఇంజినీర్ గా పని చేస్తున్న అజ్మీరా భద్రయ్య అనే వ్యక్తి ఈ కాల్ చేసినట్టు గుర్తించారు. విమానాశ్రయానికి ఆయన లేట్ గా రావడంతో ఆయనను ఎయిర్ లైన్స్ సిబ్బంది అనుమతించలేదు. దీంతో, ఆయన ఈ బెదిరింపు కాల్ చేసినట్టు పోలీసులు నిర్ధారించారు. ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

ఆహ్వానం

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా

ఫిబ్రవరి 21,2023

ఉదయం

తెలుగుతల్లి విగ్రహానికి పుష్పాభిషేకం

ఉ.10.00 గం.లకు, అన్నమయ్య పార్కు ప్రాంగణం

సాయంత్రం

అన్నమయ్య కళావేదిక, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం, బృందావన్ గార్డెన్స్, గుంటూరు

సా.06.00 గం.లకు

అధ్యక్షత: సరస వచోనిధి డా.ఎం.లలితకుమారి

ముఖ్య అతిథి: డా.పాపినేని శివశంకర్
కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కార గ్రహీత

ఆత్మీయ అతిథి: చిటిపోతు మస్తానయ్య
దేవాలయ పాలకమండలి అధ్యక్షులు

పద్య గానం: ఈపూరి వెంకటరెడ్డి
పద్య కవి, గాయకుడు
గాదేపల్లి మల్లికార్జునుడు
కవి, గాయకుడు

ఆత్మీయ సత్కారం: డా. పి.వి.సుబ్బారావు
సాహితీ విమర్శకులు
ఈపూరి వెంకటరెడ్డి
పద్య కవి, గాయకుడు

నాట్య ప్రదర్శన: వడ్లమన్నాటి నాగజ్యోతి
10వ తరగతి విద్యార్థిని

పోటీల్లో గెలుపొందిన కళాశాల విద్యార్థినులకు బహుమతి ప్రదానం

ఎస్.ఎం. సుభాని
ప్రధాన కార్యదర్శి

సోమేపల్లి వెంకటసుబ్బయ్య
అధ్యక్షుడు

గుంటూరు జిల్లా రచయితల సంఘం

టెలికాం సర్వీస్ ప్రొవైడర్ల సేవలలో నాణ్యతను సమీక్షించిన ట్రాయ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) న్యూఢి?ల్లీలో ప్రధాన టెలికాం సర్వీస్ ప్రొవైడర్లతో (టీఎస్పీఎస్) సమావేశాన్ని నిర్వహించింది. వినియోగదారులు ఎదుర్కొంటున్న టెలికాం సేవల నాణ్యత మరియు అయాచిత వాణిజ్య కమ్యూనికేషన్ల (యుసీసీ) ముప్పుకు సంబంధించిన సమస్యలను సమీక్షించింది. సేవల నాణ్యత, వినియోగదారులు తమ టెలికాం సేవల అనుభవ నాణ్యతలో మెరుగుదలని ప్రదర్శించడానికి తగని చర్యలు తీసుకోవాలని టి.ఎస్.పీలను అథారిటీ ఆదేశించింది. వినియోగదారులు ఎదుర్కొంటున్న కాల్ మ్యూటింగ్, వన్ వే స్పీచ్ సమస్యను విశ్లేషించి, ప్రాధాన్యతపై దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని టి.ఎన్.పి.లను కోరారు. 5జీ నెట్‌వర్క్‌ను విడుదల చేస్తున్నప్పుడు, టి.ఎస్.పి.లు ఇప్పటికే ఉన్న టెలికాం సేవల క్యూఓఎస్కి కనీసం భంగం లేదా క్షీణత ఉండేలా చూసుకోవాలని ట్రాయ్ సూచించింది.

దీర్ఘకాలిక నెట్‌వర్క్ అంతరాయాలను ట్రాయ్ నిశితంగా పరిశీలిస్తోందని ట్రాయ్ తెలిపింది. టీఎస్పీలకు ఇందుకు సంబంధించిన మరింత సమాచారం అందించింది. ఇటువంటి అంతరాయాలు సేవల నాణ్యత మరియు వినియోగదారు అనుభవాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయని ట్రాయ్ పేర్కొంది. అన్ని టెలికాం ప్రొవైడర్లు ఏదైనా జిల్లా లేదా రాష్ట్రంలో ఇటువంటి అంతరాయాలుంటే ట్రాయ్‌కి నివేదించాలని కోరింది. అవసరమైతే, ఈ విషయంలో తగిన నియంత్రణను తీసుకురావడాన్ని ట్రాయ్ పరిశీలించవచ్చిని పేర్కొంది. క్యూఓఎస్ బెంచ్‌మార్క్‌ల కోసం ఆన్‌లైన్ డేటా సేకరణ మరియు లైసెన్స్ సర్వీస్ ఏరియా, స్టేట్ లెవెల్ లేదా తక్కువ గ్రాన్యులారిటీతో వనితీరు నివేదికలను రూపొందించడానికి వాటి ప్రాసెసింగ్ కోసం సిస్టమ్‌లను ప్లాన్ చేసి అమలు చేయాలని ట్రాయ్ టి.ఎస్.పి.లను కోరింది. ఇది టీఎస్పీల ద్వారా క్యూఓఎస్ వనితీరు రిపోర్టింగ్ ప్రక్రియను సులభతరం చేస్తుంది, తద్వారా సమ్మతి భారం తగ్గుతుంది. నెట్‌వర్క్ వ్యాప్తి మరియు పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకుని, 5జీ సేవల రోల్‌అవుట్ కోసం సెటప్ చేయాలని.. మరియు వివిధ పరిశ్రమల ద్వారా అభివృద్ధి చేయబడిన ముఖ్యమైన వినియోగ సందర్భాలను పరిగణనలోకి తీసుకుని, టీఎస్పీల ద్వారా అంతర్గత క్యూఓఎస్ పర్యవేక్షణ కోసం 24లీ7 మరియు 360-డిగ్రీల ప్రాతిపదికన సిస్టమ్‌లను అమలు చేయాలని టీఎస్పీలను ట్రాయ్ కోరింది. క్యూఓఎస్ పర్యవేక్షణ మరియు నిర్వహణ కోసం ప్రామాణిక మరియు ఏఐ/ఎంఎల్ పద్ధతులను అనుసరించడం ద్వారా నెట్‌వర్క్ ఫీచర్‌ల దోపిడీ కూడా వెలుగులోకి వస్తుందని పేర్కొంది.

16.02.2023న ట్రాయ్ జారీ చేసిన రెండు ఆదేశాలను సమయానుకూలంగా అమలు చేయాలని టి.ఎస్.పి.లను కోరింది. కొంతమంది టెలిమార్కెటర్లు ప్రిన్సిపల్ ఎంటిటీస్ (పీఈలు) యొక్క హెడ్డర్స్ మరియు మెసేజ్ టెంప్లేట్‌ల దుర్వినియోగాన్ని అరికట్టడానికి ఈ రెండు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. టెలిఫోన్ నంబర్‌లను ఉపయోగించే టెలిమార్కెటర్లతో సహా అనధికార లేదా నమోదుకాని టెలిమార్కెటర్ల నుండి వచ్చే సందేశాలను కూడా అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ ఆదేశాలు జారీ చేయబడ్డాయి. నమోదిత టెలిమార్కెటర్లు లేదా 10 అంకెల నంబర్ల నుండి అవాంఛిత కాల్‌లను తగ్గించడానికి మరియు నిర్వహణ మరియు పర్యవేక్షణ కోసం వాటిని డీఎల్టీ ప్లాట్‌ఫారమ్‌పైకి తీసుకురావాలని ట్రాయ్ సూచించింది.

ప్రైవేట్‌పై ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ ఆస్పత్రులపై లేదు : కార్పొరేటర్ రోహిత్

నిజామాబాద్, ఫిబ్రవరి 20:స్మశాన వాటికలు, ప్రైవేట్ ఆసుపత్రులపై ఉన్న శ్రద్ధ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రభుత్వ దవఖానపై లేదని 38వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ రోహిత్ మండిపడ్డారు. నిజామాబాద్ మున్సిపల్ బడ్జెట్ లో ఎలాంటి లాభం లేదంటూ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ రోహిత్ బడ్జెట్ పత్రాలను చింపివేసి నిరసన చేశారు. సోమవారం నగరంలో ఖిల్వాడిలో గల న్యూ అంబేద్కర్ భవన్ లో నగర మేయర్ దండు నీతూ కిరణ్ అధ్యక్షతన మున్సిపల్ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల హాజరయ్యారు. బడ్జెట్ సమావేశం అనంతరం బడ్జెట్ పత్రాలను చింపివేసి నిరసన చేపట్టిన రోహిత్ మాట్లాడుతూ పేద మధ్యతర గతి ప్రజల పట్ల చిన్న చూపు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు ప్రవేశపెట్టిన నగరపాలక సంస్థ బడ్జెట్ లో ఎలాంటి లాభం లేదని ఆరోపించారు. ప్రజా సమస్యలు, ప్రజలకు ఉపయోగపడే విధంగా నిధులు కేటాయించాలి కాని.. స్మశాన వాటికలో కోసం అత్యధికంగా నిధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. స్మశానాలకు, ప్రైవేట్ ఆస్పత్రులపై పెట్టే శ్రద్ధ ప్రభుత్వ ఆసుపత్రికి పెట్టకపోవడం దారుణమని అన్నారు.

మహారాష్ట్రలోని పూణేలో దైనిక్ సకల్ గ్రూప్ నిర్వహించిన రెండు రోజుల సహకార మహా సమ్మేళనం ముగింపు కార్యక్రమానికి కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ఈ రోజు మహారాష్ట్రలోని పూణేలో దైనిక్ సకల్ గ్రూప్ నిర్వహించిన రెండు రోజుల సహకార సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏక్ నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ తో సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం సహకార రంగ సమస్యలను పరిష్కరించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తుందని శ్రీ అమిత్ షా తన ప్రసంగంలో తెలిపారు. నేడు దేశంలో సహకార రంగంలో మంచి పనితీరు కనబరుస్తున్న అతికొద్ది రాష్ట్రాల్లో మహారాష్ట్ర ఒకటన్నారు. మహారాష్ట్రలో సహకార సంఘాలు చాలా పురాతనమైనవని, సహకార వ్యవస్థ మహారాష్ట్ర స్వభావం అని, దేశవ్యాప్తంగా సహకార సంఘాలను వ్యాప్తి చేయడంలో ఈ రాష్ట్రం ఎంతో దోహదపడిందని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్ని సహకార సమస్యలపై దృష్టి సారించేందుకు వీలుగా ఒక ప్రత్యేక సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని శ్రీ అమిత్ షా తెలిపారు. నేటికీ భారతదేశపు మొత్తం చక్కెర ఉత్పత్తిలో 31 శాతం సహకార చక్కెర మిల్లుల ద్వారా జరుగుతోందని, 16 శాతం పాలు, 13 శాతం గోధుమలు, 20 శాతం వరి ధాన్యం సేకరణ కూడా సహకార సంస్థల ద్వారా జరుగుతోందని, మొత్తం ఎరువులలో 25 శాతం సహకార సంఘాలు ఉత్పత్తి చేస్తున్నాయని ఆయన చెప్పారు. సహకార సంఘాల నుంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పెద్ద పీట వేయకపోతే అది అభివృద్ధి చెందదని ఆయన అన్నారు. మన దేశంలో సహకార పరపతి సంఘాల భారీ నెట్ వర్క్ ఉందని, ఇది దేశంలోని అట్టడుగు వర్గాల ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చిందని శ్రీ షా అన్నారు.

నేటికీ సహకార రంగం అవాస్తవికం కాదని, రాబోయే దశాబ్దం తర్వాత సహకారమే అత్యంత సముచితమైన రంగమని ఆయన అన్నారు.

కేంద్ర హోం,సహకార శాఖ మంత్రి మాట్లాడుతూ, మహారాష్ట్రలో సహకార రంగం పెద్దది, బలమైనది, సమగ్రమైనదని,దేశంలోని 8.5 లక్షల సహకార సంఘాలలో రెండు లక్షలు మహారాష్ట్రలోనే ఉన్నాయని పేర్కొన్నారు.దేశంలోని రెసిడెన్షియల్ కోఆపరేటివ్ సొసైటీలలో 67 శాతం, 35 శాతం పశుసంవర్ధక సంఘాలు, 27 శాతం చక్కెర సహకార సంఘాలు, 16 శాతం మార్కెటింగ్ సొసైటీలు, 14 శాతం మత్స్య పరిశ్రమ సొసైటీలు, 11 శాతం ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీలు మహారాష్ట్రలో ఉన్నాయి. ఇంకా, దేశంలోని పిఎసిఎస్ లలో 21 శాతం, మొత్తం పట్టణ బ్యాంకులలో 32 శాతం అంటే 490 బ్యాంకులు మహారాష్ట్రలో ఉన్నాయి, అలాగే 6529 బ్యాంకు శాఖలు ఇక్కడ ఉన్నాయి, ఇది దేశంలోని మొత్తం శాఖలలో 60 శాతం. అంటే సహకార సంఘాలు మహారాష్ట్రకు ప్రధాన బలం. మహారాష్ట్రలో అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా సుమారు రూ .3.25 లక్షల కోట్ల డిపాజిట్లు ఉన్నాయి, ఇది దేశంలోని మొత్తం పట్టణ బ్యాంకు డిపాజిట్లలో 62 శాతం.

సహకార సంఘాల ద్వారా దేశంలోని గ్రామీణ, సెమీ అర్బన్, పట్టణ ప్రాంతాల సౌభాగ్యాన్ని పెంపొందించాలనే బృహత్తర దార్శనికతతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని శ్రీ అమిత్ షా తెలిపారు.

అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలు, అభివృద్ధి చెందని రాష్ట్రాలుగా దేశం మొత్తాన్ని సహకార సంఘాల కోణంలో మ్యాపింగ్ చేశామని, దీని ద్వారా ప్రతి ప్రాంత సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి ప్రయత్నించామని ఆయన అన్నారు. ఒకప్పుడు భారీ ఉత్పత్తి అభివృద్ధికి సూత్రమని, అయితే భారీ జనాభా ఉన్న భారత్ వంటి దేశంలో నిరుద్యోగాన్ని రూపుమాపి, సామూహిక ఉత్పత్తి సూత్రం ద్వారా ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు

దేశంలో ప్రాథమిక సంఘాలను బలోపేతం చేస్తే తప్ప సహకార సంఘాలు బలంగా ఉండలేవని కేంద్ర సహకార మంత్రి అన్నారు. దేశంలోని 63,000 పి ఎ సి ఎస్ లను బలోపేతం చేసేందుకు వాటిని కంప్యూటరీకరణ చేయాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.వీటితో పాటు పి ఎ సి ఎస్ ల కొత్త మోడల్ బైలాన్ ను రూపొందించి రాష్ట్రాలకు పంపామని, ఇందులో పీఏసీఎస్ లను బహుళ ప్రయోజన కేంద్రాలుగా మార్చేందుకు అవకాశం కల్పించామన్నారు. ప్రధాన మంత్రి శ్రీనరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం మల్టీ డైమెన్షనల్ పీఏసీఎస్ ల మోడల్ బైలాన్ కింద 30 విభిన్న కార్యకలాపాల ద్వారా పీఏసీఎస్ లను లాభ వంతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, ప్రతి పంచాయితీలో మల్టీడైమెన్షనల్ పిఎసిలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇప్పుడు 3 సంవత్సరాలలో భారతదేశంలో 2 లక్షల కొత్త పిఎసిఎస్ లు తయారవుతాయని, ఆ తరువాత దేశంలోని ప్రతి పంచాయితీలో పిఎసిఎస్ లు అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు.

పీఏసీఎస్ లకు సీ ఎస్ సీ (కామన్ సర్వీస్ సెంటర్) బాధ్యతలను కూడా అప్పగిస్తున్నామని, దీనికోసం నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్ ను రూపొందిస్తున్నామని, 80 శాతం పనులు పూర్తయ్యాయని అమిత్ షా తెలిపారు.

దీని ద్వారా సహకార సంఘాలను విస్తరించడంతో పాటు డ్రై ప్రాంతాలను కనుగొనగలుగుతాం. ఈ మొత్తం ప్రక్రియకు బలమైన పునాది వేయాలంటే సహకార విధానాన్ని రూపొందించాల్సి ఉంటుందని, ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేశామని, ఇది తక్కువ సమయంలోనే సహకార విధానం ముసాయిదాను రూపొందిస్తుందని చెప్పారు. వచ్చే 20 ఏళ్ల పాటు దేశంలో సహకార సంఘాల దిశను నూతన సహకార విధానం నిర్ణయిస్తుందన్నారు.

సహకార సంఘాలను ప్రోత్సహించడంతో పాటు, ఈ రంగంలో సుశిక్షితులైన మానవ వనరుల అవసరాన్ని తీర్చడానికి, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఒక బహుళార్థ సాధక సహకార విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, ఇది సహకార సంఘాల ప్రతి విభాగానికి శిక్షణ పొందిన మానవ వనరులను అందిస్తుందని ఆయన చెప్పారు. 2025 నాటికి నేషనల్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్సిడిసి) పరిమాణం ,పరిధిని మూడు రెట్లు పెంచుతామని శ్రీ షా చెప్పారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జిఇఎం పోర్టల్ లో ప్ర భుత్వ కొనుగోలు కోసం సహకార సంఘాలను కూడా అనుమతించిందని చెప్పారు.

ఈ ఏడాది బడ్జెట్ లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సహకార సంఘాలకు పన్నుల విషయాల్లో సమానత్వాన్ని తీసుకువచ్చిందన్నారు. చెరకు చెల్లింపుపై సహకార చక్కెర మిల్లులు చెల్లించాల్సిన రూ.10 వేల కోట్ల అదనపు ఆదాయ పన్ను మొత్తాన్ని కూడా ప్రభుత్వం రద్దు చేసిందని, ఇది అపూర్వమైన చర్య అని ఆయన అన్నారు.

వీటితో పాటు అమూల్ తరహాలో 3 మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీలు కూడా ఏర్పాటు కానున్నాయి. సేంద్రియ ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం మల్టీ స్టేట్ కోఆపరేటివ్ ఆర్గానిక్ సొసైటీని ఏర్పాటు చేస్తామని, ఇది భూమి ,ఉత్పత్తిని పరీక్షించడమే కాకుండా సేంద్రీయ ఉత్పత్తుల బ్రాండింగ్ కూడా చేస్తుందని ఆయన చెప్పారు. పీఏసీఎస్ ల ద్వారా రైతుల ఉత్పత్తులను ఎగుమతి చేసి, దాని లాభాలను పీఏసీఎస్ ల నుంచి నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసే మల్టీ స్టేట్ ఎక్స్ పోర్ట్ హౌస్ ను కూడా ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం పీఏసీఎస్ లకు ఎఫ్ పీవో హోదా కూడా ఇచ్చింద ని, తద్వారా ఇప్పుడు ఎఫ్ పీవోల కు ఇచ్చే అన్ని ప్రయోజనాలు పీఏసీఎస్ లకు కూడా లభ్యం అవుతాయని ఆయన తెలిపారు.

2025 నాటికి పెట్రోల్ లో 20 శాతం ఇథనాల్ కలపాలని 2015లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీని కోసం, 2022 నవంబర్ లో 10 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని చేరుకోవాలని 2022 వరకు మధ్యంతర లక్ష్యాన్ని నిర్దేశించారు, కానీ మనం సెప్టెంబర్లోనే ఈ లక్ష్యాన్ని ముందుగానే సాధించాము, ఇది నేడు 12 శాతానికి చేరుకుంది. దీనివల్ల మన చమురు దిగుమతులు 10 శాతం తగ్గాయని, సుమారు రూ.41,500 కోట్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అయిందని, ఇది మన వాణిజ్య లోటును కూడా తగ్గించిందని, ఈ 10 శాతం సహకార చక్కెర మిల్లులకు, వాటి ద్వారా రైతులకు వెళ్లిందని ఆయన అన్నారు. వీటితో పాటు ఇథనాల్ ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లు వెచ్చించి 6 శాతం వడ్డీని కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో చెల్లిస్తోందని, 10 శాతం ఇథనాల్ కలపడం ద్వారా 27 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించగలిగామని, 20 శాతం కలపడంతో ఈ సంఖ్య రెట్టింపు అవుతుందన్నారు.

సహకార రంగం పనితీరుపై ఆత్మవిమర్శిలన చేసుకోవాలని, విశ్వసనీయతను పెంచుకోవాలని శ్రీ అమిత్ షా అన్నారు. సహకార రంగం తన వ్యవస్థలను మెరుగుపరుచుకుని స్వయంగా తన బాధ్యతలను చేపట్టాలని ఆయన అన్నారు. సహకార రంగానికి ఇప్పుడు ఎవరూ అన్యాయం చేయలేరని, సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం ద్వారా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అందించిన సహకార్ సే సమృద్ధి నూత్రంతో సహకార రంగం అభివృద్ధిని ఎవరూ ఆపలేరని శ్రీ అమిత్ షా అన్నారు.

వంతెన మరమ్మతులతో వాహనాల దారిమళ్లింపు..డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20:కర్ణాటక రాష్ట్రాల మధ్య గల జెఊ-167 హైవే నందు కృష్ణానదిపై నారాయణపేట్, రాయచూరు జిల్లాల బార్డర్ లో గల వంతెన మరమ్మతులు జరుగుతున్నందున ఈ నెల 22వ తేదీ ఉదయం 8 గంటల నుండి 25వ తేదీ వరకు నాలుగు రోజులు వివిధ దారుల నుండి వచ్చే వాహనాలకు దారిమళ్లింపు చేయడం జరిగిందని జోగులాంబ జోన్ 7 డిఐజి ఎల్.ఎస్ చౌహాన్ తెలిపారు. హైదరాబాద్ నుండి రాయచూర్ వైపుగా వెళ్లే వాహనదారులు జడ్చర్ల, భూత్పూర్, కొత్తకోట, పెబ్బేర్, ఎర్రవల్లి చౌరస్త నుండి కుడివైపు తిరిగి గద్వాల్, కేటిదొడ్డి నుండి రాయచూర్ వైపు వెళ్లవలేనని అన్నారు.

వికారాబాద్, కొడంగల్, తాండూర్, కొస్గి, మహ్మదాబాద్, హన్వాడ, మహబూబ్ నగర్ చుట్టూ ప్రక్కల గ్రామాలలోని వాహనాలు, టౌన్ పోలీస్ స్

ఉత్తరాఖండ్ రోజ్ గార్ మేళా నుద్దేశించి దృశ్యమాధ్యమం ద్వారా ప్రసంగించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ఉత్తరాఖండ్ రోజ్-గార్ మేళాను ఉద్దేశించి దృశ్య మాధ్యమం ద్వారా ప్రసంగించారు.

సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ రోజు నియామక పత్రాలు పొందిన వారి జీవితంలో ఇది ఒక శుభపరిణామమని పేర్కొంటూ, ఇది వారి జీవితాన్ని మార్చే అవకాశం మాత్రమే కాదు, సమగ్ర మార్పుకు ఒక మాధ్యమంగా ఉంటుందని తెలియజేశారు. దేశంలో విద్యా రంగంలో చోటుచేసుకుంటున్న కొత్త ప్రయోగాల గురించి ప్రధానమంత్రి వివరిస్తూ, నియమితులైన వారిలో ఎక్కువమంది విద్యారంగంలో సేవలందిస్తున్నారని చెప్పారు. "నూతన జాతీయ విద్యా విధానం భారతదేశ యువతను నూతన శతాబ్దానికి సిద్ధం చేస్తుంది" అనే ఈ తీర్మానాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉత్తరాఖండ్ యువతపై ఉందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

ప్రతి యువకుడు ముందుకు సాగడానికి సరైన మాధ్యమాన్ని పొందుతూ వారి ఆసక్తి ఆధారంగా కొత్త అవకాశాలను పొందాలనే ఉద్దేశంతో, కేంద్ర, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు అమలు చేస్తున్న నిరంతర ప్రయత్నాన్ని ప్రధానమంత్రి ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వ సర్వీసుల్లో నియామకాల కోసం కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన విధంగా ప్రచారం చేస్తూ ముందడుగు వేస్తున్నాయని, ఆయన తెలియజేశారు. గత కొద్ది నెలల్లో దేశంలోని లక్షలాది మంది యువత కేంద్ర ప్రభుత్వం నుంచి తమ నియామక పత్రాలను అందుకున్నారని, ప్రధానమంత్రి పేర్కొంటూ, ఇందులో ఉత్తరాఖండ్ కూడా భాగమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా బీ.జే.పీ. పాలిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఇలాంటి రిక్రూట్‌మెంట్ ప్రచారాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. "ఈ రోజు ఉత్తరాఖండ్ కూడా దానిలో భాగమవుతున్నందుకు నేను సంతోషిస్తున్నాను", అని ప్రధానమంత్రి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

పర్వతాల నీరు, యువత పర్వతాలకు ఉపయోగపడవనే పాత సామెత నుండి విముక్తి పొందాలని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. "ఉత్తరాఖండ్ యువత తమ గ్రామాలకు తిరిగి రావాలనేది కేంద్ర ప్రభుత్వ నిరంతర ప్రయత్నం", అని ప్రధానమంత్రి పేర్కొంటూ, పర్వత ప్రాంతాలలో కల్పిస్తున్న కొత్త ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల గురించి ప్రముఖంగా వివరించారు. ఉత్తరాఖండ్‌లో మౌలిక సదుపాయాల కల్పనలో పెట్టుబడులు పెట్టడాన్ని ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ, కొత్త రోడ్డు, మార్గాలను ఏర్పాటు చేయడం ద్వారా అనుసంధానతను పెంపొందించడంతో పాటు అనేక ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తున్నట్టు, తెలియజేశారు. అన్ని చోట్లా ఉద్యోగావకాశాలు ఊపందుకుంటున్నాయని ప్రధానమంత్రి తెలియజేస్తూ, భవన నిర్మాణ కార్మికులు, ఇంజనీర్లు, ముడిసరుకు పరిశ్రమలు, దుకాణాలను ఉదాహరణలుగా పేర్కొన్నారు. రవాణా రంగంలో డిమాండ్ పెరగడం వల్ల ఏర్పడుతున్న కొత్త అవకాశాల గురించి కూడా ఆయన వివరించారు. గతంలో ఉత్తరాఖండ్‌లోని గ్రామీణ ప్రాంతాల యువత ఉపాధి కోసం పెద్ద నగరాలకు వలస వెళ్ళేవారని పేర్కొంటూ, అయితే నేడు వేలాది మంది యువకులు గ్రామాల్లో ఇంటర్నెట్, డిజిటల్ సేవలను అందిస్తున్న సాధారణ సేవా కేంద్రాల్లో పనిచేస్తున్నారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. "ఈ ఉద్యోగాలు భారతదేశంలో మొదటిసారిగా ఉత్తరాఖండ్ లో సృష్టించబడ్డాయి" అని ప్రధానమంత్రి తెలియజేశారు.

సుదూర ప్రాంతాలను రోడ్డు, రైలు, ఇంటర్నెట్ తో అనుసంధానించడంతో ఉత్తరాఖండ్ లో పర్యాటక రంగం విస్తరిస్తున్నదని, పర్యాటకరంగ పటంలోకి కొత్త పర్యాటక ప్రదేశాలు వచ్చి చేరుతున్నాయని, ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. దీని వల్ల ఇప్పుడు, ఉత్తరాఖండ్ యువత పెద్ద నగరాలకు వెళ్లే బదులు, తమ ఇంటి వద్దే ఉపాధి అవకాశాలను పొందుతున్నారని ప్రధానమంత్రి అన్నారు. పర్యాటక రంగంలో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ముద్రా యోజన కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. షాపులు, ధాబాలు, అతిథి గృహాలు, హోమ్‌స్టేల వంటి ఉదాహరణలను ప్రధానమంత్రి పేర్కొంటూ, అటువంటి వ్యాపారాలకు ఎలాంటి హామీ లేకుండా పది లక్షల రూపాయల వరకు ఋణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. "దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 38 కోట్ల రూపాయల మేర ముద్రా ఋణాలు ఇచ్చాం. దాదాపు 8 కోట్ల మంది యువకులు తొలిసారిగా పారిశ్రామికవేత్తలుగా మారారు", అని ప్రధానమంత్రి చెప్పారు. వీరిలో మహిళలతో పాటు, ఎస్.సి./ఎస్.టి./ఓ.బి.సి. వర్గాలకు చెందిన యువత పెద్ద సంఖ్యలో ఉన్నారని కూడా ఆయన తెలియజేశారు.

యువత తమ సేవల ద్వారా భారతదేశ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ, "ఇది భారత దేశ యువతకు అద్భుతమైన అవకాశాల అమృత్ కాల్" అని ప్రధానమంత్రి తమ ప్రసంగాన్ని ముగించారు.

సెకండ్ ర్యాంకింగ్ సిరీస్ లో పాల్గొనేందుకు 27 మంది రెజ్లర్ల బృందానికి పర్యవేక్షణ కమిటీ అనుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:రానున్న రెండో ర్యాంకింగ్ సిరీస్ 'ఇబ్రహీం-మోస్తఫా' టోర్నమెంట్ లో పాల్గొనేందుకు 27 మంది రెజ్లర్లతో సహా 43 మంది సభ్యుల బృందానికి యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ (ఎంవైఏఎస్) పర్యవేక్షణ కమిటీ ఆమోదం తెలిపింది.

ఈజిప్టులోని అలెగ్జాండ్రియాలో ఫిబ్రవరి 23 నుంచి 26 వరకు జరిగే ఈ టోర్నీ సీనియర్ ఆసియా చాంపియన్ షిప్ 2023, సీనియర్ వరల్డ్ ఛాంపియన్ షిప్ 2023లో మెరుగైన సీడింగ్ కోసం ర్యాంకింగ్ పాయింట్లు సాధించడానికి కీలకం కానుంది.

భారత జట్టులో 9 మంది ఫ్రీస్టైల్ రెజ్లర్లు, 8 మంది మహిళా రెజ్లర్లు, 10 మంది గ్రీకో-రోమన్ రెజ్లర్లతో పాటు 16 మంది కోచ్ లు, , సహాయక సిబ్బంది ఉంటారు.

27 మంది రెజ్లర్లలో 3 టార్గెట్ ఒలింపిక్స్ పోడియం స్కీమ్ (టాప్స్) రెజ్లర్లు - అషు 67 కిలోల జిఆర్, భటేరి 65 కిలోల డబ్ల్యుడబ్ల్యు ,సుజీత్ 65 కిలోల ఎఫ్ఎస్.కూడా ఉన్నారు.

భారత జట్టు పాల్గొనడం గురించి ఒలింపిక్ పతక విజేత, పర్యవేక్షక కమిటీ చైర్ పర్సన్ ఎంసి మేరీ కోమ్ మాట్లాడుతూ, "క్రీడ , అథ్లెట్లు దెబ్బతినకుండా చూడాలని మేము కోరుకుంటున్నాము.ఎక్కువ మంది రెజ్లర్లకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది, తద్వారా వారు ప్రపంచంలోని ఉత్తమమైన వారితో పోటీపడే అవకాశం లభిస్తుంది" అని అన్నారు.

ఇప్పటి వరకు తొమ్మిది మంది ప్రస్తుత, మాజీ ప్రపంచ ఛాంపియన్ షిప్ స్వర్ణ పతక విజేతలు రెండో ర్యాంకింగ్ సిరీస్ కోసం రిజిస్టర్ చేసుకున్నారు.

చిన్న పత్రికలని చిన్నచూపు చూసే ధోరణి మారాలి

- చిన్న పత్రికల జర్నలిస్ట్ లకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ కి వినతి

ఖమ్మం, ఫిబ్రవరి 20: (నేటినిజం ప్రతినిధి): చిన్న పత్రికలని చిన్నచూపు చూసే ధోరణి మారాలని చిన్న పెద్ద అన్ని పత్రికలలో పనిచేసే జర్నలిస్ట్ లకు ఇంటి స్థలం మంజూరీ చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యవేదిక కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో-కన్వీనర్స్ పెరుగు వెంకట రమణ యాదవ్, భద్రు నాయక్,లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ కి వినతి పత్రం అందించారు. దేవాదాయ శాఖలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగి సమతను వేధించిన బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ పార్టీ అధ్యక్షులు నకిరికంటి సంజీవరావు, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, కె రామారావు, ఐక్యవేదిక నాయకులు దేవప్పంగు సుదర్శన్, జంగిపల్లి రవి, అబ్దుల్ రెహమాన్, ఉపేంద్ర, రమ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో 18వ ప్రపంచ భద్రతా కాంగ్రెస్‌ను నిర్వహణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:యూనియన్ ఇంటర్నేషనల్ డెస్ కెమిన్స్ డి ఫెర్ (యూఐసి) లేదా ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ (యూఐసి), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఖీఖఊ) సంయుక్తంగా జైపూర్‌లో ఈ సంవత్సరం ఫిబ్రవరి 20 నుంచి 23 ఫిబ్రవరి వరకు 18వ ప్రపంచ భద్రతా కాంగ్రెస్‌ను నిర్వహించనున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా రైల్వే రంగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న యూనియన్ ఇంటర్నేషనల్ డెస్ కెమిన్స్ డి ఫెర్ (యూఐసి) లేదా ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ (యూఐసి) రైలు రవాణా ను ప్రోత్సహిస్తుంది. భారతదేశంలో రైల్వే భద్రతా రంగంలో ప్రధాన భద్రత, చట్ట అమలు సంస్థగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్ పి ఎఫ్ఊ పనిచేస్తున్నది.

18వ ప్రపంచ భద్రతా కాంగ్రెస్

భారతదేశంలో ప్రధాన రైల్వే భద్రతా సంస్థగా పనిచేస్తున్న రైల్వే భద్రతా దళం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రైల్వే భద్రత రంగంలో దేశం చేస్తున్న ప్రయత్నాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ భద్రతా శాఖ అధ్యక్షునిగా అధ్యక్షుడిగా ఆర్పీఎఫ్ డీజీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆర్పీఎఫ్ డీజీ ఒకే విధమైన జనాభా సమానా కలిగి ఉన్న ఆసియా, ఆఫ్రికా దేశాలతో పాటు అనేక ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన సభ్య దేశాల మధ్య సమన్వయం సాధించడానికి కృషి ప్రారంభించారు. సభ్య దేశాలు కలిసి ఒకే వేదిక ద్వారా పనిచేయడం వల్ల తమ అభిప్రాయాలు వివరించి, వేదిక ద్వారా సమస్యలను పరిష్కరించడానికి వీలవుతుంది. భారతదేశం జీ -20 గ్రూప్ దేశాల అధ్యక్ష పదవిని చేపట్టిన నేపథ్యంలో ; పింక్ సిటీ జైపూర్‌లో ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ 18వ ప్రపంచ భద్రతా కాంగ్రెస్‌ను నిర్వహించనుంది.

ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ సభ్య సంస్థల ప్రతినిధులు (సెక్యూరిటీ ప్రతినిధులు) పాల్గొనే కాంగ్రెస్ సమావేశాలకు ఆర్పీఎఫ్ ఆతిథ్యం ఇస్తుంది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న భారతదేశం తన సాంస్కృతిక వారసత్వం, శక్తి సామర్థ్యాలు,సాధించిన పురోగతిని తగిన అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. 18వ ప్రపంచ భద్రతా కాంగ్రెస్ రూపంలో భారతదేశానికి ఈ అవకాశం లభించింది.

'రైల్వే భద్రతా వ్యూహం: స్పందన భవిష్యత్తు అవసరాలు' ఇతివృత్తంగా 18వ ప్రపంచ భద్రతా కాంగ్రెస్ సమావేశాలు జరుగుతాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ అధికారులు, ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ అనుబంధంగా పనిచేస్తున్న రైల్వే సంస్థల సెక్యూరిటీ అధిపతులు, సభ్య దేశాల ప్రతినిధులు, భారతీయ రైల్వేలు, రైల్వే భద్రతా దళం, సీనియర్ పోలీసు అధికారులు. సమావేశాలకు హాజరవుతారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రైల్వే భద్రతా ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వడానికి లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని . ప్రపంచవ్యాప్తంగా రైల్వే భద్రతకు సంబంధించిన సమస్యలు , సవాళ్లపై ప్రభావవంతమైన చర్చలు నిర్వహించడానికి రైల్వే భద్రతా దళం సిద్ధంగా ఉంది. ప్రధానమైన సమస్యలపై చర్చలు జరిగి పరిష్కార మార్గాలు సూచించే విధంగా కాంగ్రెస్ సమావేశాలు జరుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా రైల్వే భద్రత రంగంలో సమూల మార్పులు చోటు చేసుకునే విధంగా కాంగ్రెస్ ప్రణాళిక రూపొందిస్తుంది.

కాంగ్రెస్ ప్రారంభ సదస్సు 2023 ఫిబ్రవరి 21న జరుగుతుంది. 2023 ఫిబ్రవరి 23న ముగింపు సమావేశం జరుగుతుంది. కాంగ్రెస్ లో భాగంగా "క్లిష్టమైన ఆస్తులు, సరుకు రవాణాను రక్షించడం", 'మానవతా దృక్పథంతో భద్రత కల్పించడం' "ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమ రైల్వే భద్రతా సాధనాలు, పద్ధతులు" మరియు "విజన్ 2030" అనే అంశాలపై ప్రత్యేక సదస్సులు జరుగుతాయి.

గతంలో 2006, 2015లో రైల్వే భద్రతా దళం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ న్యూఢిల్లీలో ప్రపంచ భద్రతా కాంగ్రెస్ సమావేశాలు విజయవంతంగా జరిగాయి. ఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్ శ్రీ సంజయ్ చందర్ ఐపిఎస్ జూలై 2022 నుంచి జూలై 2024 వరకు ఇంటర్నేషనల్ యుఐసి సెక్యూరిటీ ప్లాట్‌ఫారమ్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు.

ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ (జఎఅ)

యూనియన్ ఇంటర్నేషనల్ డెస్ కెమిన్స్ డి ఫెర్ (జఎఅ) లేదా ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ (జఎఅ) ప్యారిస్, ఫ్రాన్స్‌లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉంది. ఇది 1922 నుంచి వృత్తిపర సంస్థగా పనిచేస్తున్న ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ రైల్వే రంగానికి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రపంచవ్యాప్తంగా రైలు రవాణాను ప్రోత్సహిస్తుంది. రైలు రవాణా రంగాన్ని ప్రోత్సహించడం, ప్రమాణాలు నెలకొల్పడం, సభ్య దేశాల మధ్య ఉత్తమ విధానాల పట్ల అవగాహన కల్పించడం, భాగస్వామ్యం పెంచడం, కొత్త వ్యాపారం, కొత్త కార్యకలాపాలలో సభ్యులకు సహకారం అందించడానికి ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ కృషి చేస్తోంది. మెరుగైన సాంకేతిక, పర్యావరణహిత పనితీరును ప్రతిపాదించడం, పోటీతత్వాన్ని మెరుగుపరచడం మరియు ఖర్చులను తగ్గించడం వంటి లక్ష్యాలతో ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ కార్యక్రమాలు అమలు చేస్తోంది. ప్రపంచ రైల్వే రంగాల మధ్య వ్యూహాత్మక సహకారాన్ని ప్రోత్సహిస్తుంది.

ప్రయాణికులు,ఆస్తులు, పరికరాల భద్రతకు సంబంధించిన విషయాలలో రైలు రంగం తరపున విశ్లేషణలు , విధాన నిర్ణయాలు అభివృద్ధి చేయడానికి, రూపొందించడానికి ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ అధికారం కలిగి ఉంది. భద్రతా రంగంలో ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ సభ్యుల ఉమ్మడి ప్రయోజనాలు రక్షించడానికి ఎప్పటికప్పుడు అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించడం, సభ్యుల సెక్యూరిటీ డైరెక్టర్ల మధ్య సమాచారం, అనుభవాల మార్పిడిని ప్రోత్సహించడం, అంతర్జాతీయ గుర్తింపు కలిగిన అనుభవాలు వంచుకోవడం, ప్రాజెక్ట్‌లను ప్రతిపాదించడం వంటి అంశాలకు ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ బాధ్యత వహిస్తుంది.

నెట్‌వర్కింగ్ ప్రయోజనాలను ఉపయోగించుకుని ప్రపంచవ్యాప్తంగా నేరస్థులు నేరాలు, దాడులు చేయడానికి అవకాశం ఉన్న సమయంలో సవాళ్లు ఎదుర్కోవడానికి సంయుక్త కృషి అవసరం ఉంటుంది. ,ఐక్యరాజ్య సమితి గుర్తింపు పొందిన అంతర్జాతీయ సంస్థగా పనిచేస్తున్న ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్ సభ్య దేశాలు ఆలోచనలు, ఉత్తమ అభ్యాసాలు పంచుకోవడానికి ఒక వేదికగా పనిచేస్తుంది.

రైల్వే భద్రతా దళం:

భారతదేశంలో రైల్వే భద్రతా రంగంలో ప్రధాన భద్రత, చట్ట అమలు సంస్థగా రైల్వే భద్రతా దళం విధులు నిర్వర్తిస్తోంది. రైల్వే ఆస్తుల రక్షణ , భద్రత కోసం 1957లో రైల్వే భద్రతా దళం ఏర్పాటయింది.రైల్వే ఆస్తుల రక్షణతో పాటు ప్రయాణికుల సౌకర్యాల అదనపు పాత్రల వరకు అభివృద్ధి చెందింది. మారుతున్న కాలానికి అనుగుణంగా, ప్రయాణికుల భద్రత కల్పించడంలో దళం కీలక పాత్ర పోషిస్తోంది. రైల్వే ప్రయాణికులకు సాధ్యమైనంత ఉత్తమమైన సేవలను అందించే అద్భుతమైన సంప్రదాయాన్ని నెలకొల్పడానికి రైల్వే భద్రతా దళం చర్యలు ప్రారంభించింది. భారతీయ రైల్వే తన లక్ష్యాలను చేరుకోవడంలో ఈ దళం చురుకైన పాత్ర పోషిస్తోంది. రైల్వే , దాని వినియోగదారుల భద్రతా అవసరాలను గుర్తిస్తుంది. నైపుణ్యాలు, వనరులను సమకూర్చుకోవడం, వినూత్న పరిష్కారాలను అమలు చేయడం ద్వారా రైల్వే భద్రతా దళం పరిస్థితులకు అనుగుణంగా చర్యలు అమలు చేస్తోంది. రైల్వే భద్రతా దళంలో అత్యధిక సంఖ్యలో మహిళలు (9%) పని చేస్తున్నారు. అత్యధిక సంఖ్యలో మహిళలను కలిగి ఉన్న కేంద్ర భద్రతా సంస్థగా రైల్వే భద్రతా దళం గుర్తింపు పొందింది. కర్తవ్య నిర్వహణ, ప్రయాణికులకు భద్రత, సౌకర్యాల కల్పన కోసం రైల్వే భద్రతా దళం అనేక కార్యకలాపాలను చేపట్టింది.

మాకు పొత్తులు ముఖ్యం కాదు.. ప్రజలు ముఖ్యం

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నా.. ఎవరితో పొత్తు పెట్టుకున్నా నిరంతరం ప్రజల సమస్యల కోసమే పోరాటాలు చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావ్ అన్నారు. సోమవారం సీపీఐ పార్టీ పినపాక నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేదల కోసమే కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని, వారి కోసమే పోరాడుతుందని.. ఇకపై పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. అందుకే వందేళ్లయినా చెక్కుచెదరకుండా ఉందన్నారు. సమన్యాయం కోసమే కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. అన్యాయాన్ని ప్రశ్నించేవారే, ఎదురించేవారే కమ్యూనిస్టు అని తెలిపారు. రేపు రాబోయే ఎన్నికలకు పినపాక సమావేశం దిశా, నిర్దేశంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మన వైపే చూడాలన్నారు. పినపాక నియోజకవర్గంలో సీపీఐ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు ముందుండాలని... కమ్యూనిస్టు పార్టీ ఉంటేనే సమాజానికి రక్ష అంటూ కూనంనేని సాంబశివరావ్ పిలుపునిచ్చారు.

కొండగట్టులో పీసీసీఎఫ్ పర్యటన

జగిత్యాల, ఫిబ్రవరి 20: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ సంకల్పించారు. యాదగిరిగుట్ట ఆలయం తరహాలోనే తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఇందుకు రూ.100కోట్లు కేటాయించడంతో పాటు స్వయంగా క్షేత్రాన్ని పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో అటశీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశాల మేరకు పీసీసీఎఫ్ ఆర్ఎం దోబ్రియాల్ కొండగట్టులో పర్యటించారు. రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ తనవంతుగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరఫున కొండగట్టును ఆనుకుని ఉన్న కొడిమ్యాల అటవీ ప్రాంతాన్ని దత్తత తీసుకుంటామని ప్రకటించారు.

అటవీశాఖతో కలిసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సంయుక్తంగా కొడిమ్యాల అటవీ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నాయి. కొండగట్టు ఆలయాన్ని అనుకొని విస్తారమైన ఈ కొడిమ్యాల అటవీ ప్రాంతం ఉంది. ఈ క్రమంలో పీసీసీఎఫ్ అటవీ ప్రాంతం పునరుద్ధరణ, అభివృద్ధికి తగు ప్రణాళికలు, సూచనలు చేశారు.

ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం కొండగట్టు పరిసర ప్రాంతాల్లోని రెండు అటవీ బ్లాకుల్లో చేయాల్సిన అభివృద్ధిపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ముందుగా అటవీ ప్రాంతం చుట్టూ అవసరమైన చోట్ల రక్షణ కంచె ఏర్పాటు చేయనున్నారు.

సుమారు 5 కిలోమీటర్ల కాలినడక మార్గం (వాకింగ్ ట్రాక్) మట్టితో ఏర్పాటు.. వెయ్యి ఎకరాలలో ఔషధ, సుగంధ మొక్కల పెంపకం, అందుకోసం అవసరమైన తగిన సర్సరీల ఏర్పాటు, వాచ్ టవర్ నిర్మాణం, భక్తులు సేద తీరేందుకు వీలుగా గజేబో నిర్మాణం తొలిదశలో చేపట్టనున్నారు. ఆలయ పరిసరాల్లో విస్తారంగా తిరిగే కోతుల ఆహారం కోసం అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలను నాటనున్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పీసీసీఎఫ్ ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట ముఖ్య అటవీ సంరక్షణ అధికారి శరవణ్, జగిత్యాట డీఎఫ్ వో వెంకటేశ్వరావు, రేంజ్ ఆఫీసర్ లత, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మౌనిక, బీట్ ఆఫీసర్ శ్రీసాయిరాం ఉన్నారు.

ఏకగ్రీవంగా ఏపీఈజీవీ తాలూకా ఎన్నిక..

నెల్లూరు, ఫిబ్రవరి 20: బుచ్చి తాలూకా ఉద్యోగుల సంఘం ఎన్నిక ఇవ్వాల (సోమవారం) మండల పరిషత్ కార్యాలయంలో ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపీ జి ఈ ఏ బుచ్చిరెడ్డిపాళెం తాలూకా యూనిట్ ఎన్నికల అధికారిగా ఎస్ కె.ఖాదర్ బాషా, వ్యవహరించారు. ఈ ఎన్నికలకు జిల్లా కోశాధికారి పి వి ఎస్ టి రాంప్రసాద్ ఎన్నికల పరిశీలకులుగా వచ్చారు. తాలూకా యూనిట్ అధ్యక్షులుగా ఎస్ వి సుబ్బారెడ్డి, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ డివీ నరసింహారావు ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్లుగా డాక్టర్ ఏ జైయపాల్, ఏ వెంకటేశ్వర్లు, టి సుధా, ఎస్కే జలీల్ అహ్మద్, కే మధు, ఎస్ కే హమీద్ భాషలు ఎన్నుకోబడ్డారు. సెక్రటరీగా కరిపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.కె యూసఫ్ అహ్మద్, జాయింట్ సెక్రటరీలుగా ఆర్ విజయమ్మ, బి.రాములు, ఎన్.సుభాషిని తురక ప్రసాద్ రావు, విజయ్ పవన్ కుమారులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ట్రెజరర్ గా కె.విశేషగిరిరావు ఎన్నుకోబడ్డారు. నూతనంగా ఏర్పడ్డ బుచ్చిరెడ్డిపాలెం తాలూకా సంఘం ఉద్యోగుల సమస్యలపై పోరాడుతుందని నాయకులు తెలిపారు. నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన ఉద్యోగ ఉపాధ్యాయ ఇతర సంఘాలకు వారు ధన్యవాదాలు తెలిపారు

కాలుష్యంపై చట్టప్రకారమే ముందుకెళ్లండి.. అమర్ రాజా బ్యాటరీస్ కేసులో సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత గల్లా జయదేవ్‌కు చెందిన అమర్ రాజ్ బ్యాటరీస్ సంస్థ కాలుష్యం కేసులో చట్టప్రకారం ముందుకెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ కాలుష్యం నియంత్రణ మండలి జారీ చేసిన షోకాజ్ నోటీసులపై చట్టప్రకారం పబ్లిక్ హియరింగ్ నిర్వహించి తగిన చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలపై అభ్యంతరాలుంటే వాటిని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించవచ్చని సూచించింది. అమర్ రాజా బ్యాటరీస్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. అమర్ రాజా బ్యాటరీస్ సంస్థకు కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చిన షోకాజ్ నోటీసులపై గతంలో ఇచ్చిన 'స్టే'ను సుప్రీంకోర్టు ఎత్తేసింది. అయితే అమరరాజా కంపెనీ మూసివేతపై హై కోర్ట్ ఇచ్చిన 'స్టే' ఆదేశాలను సుప్రీంకోర్టు కొనసాగించింది. కేసు విచారణ సందర్భంగా అమర్ రాజా బ్యాటరీస్ తీవ్ర కాలుష్యం వెదజల్లుతోందని, పరిసర ప్రాంత జలాల్లో 'లెడ్' స్థాయి తీవ్రంగా పెరిగిందని కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది.

అమర్ రాజా బ్యాటరీస్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపిస్తూ రాజకీయ కారణాలతో వేధిస్తున్నారని, 34 పర్యాయాలు నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న ధర్మాసనం.. రాజకీయ కారణాలు ఏవైనప్పటికీ చట్టప్రకారం ముందుకు వెళ్లాల్సిందేనని స్పష్టం చేసింది. షోకాజ్ నోటీసుపై చట్టం ప్రకారం పబ్లిక్ హియరింగ్ నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలిని ఆదేశించింది. ప్రజాభిప్రాయ సేకరణ తరువాత ఇచ్చే ఉత్తర్వులను 4 వారాలు నిలిపివేయాలని, ఆ నాలుగు వారాల్లో అవసరమైతే న్యాయ పరిష్కారం కోసం హైకోర్టును ఆశ్రయించవచ్చని తెలియజేసింది.

బ్యాంకు రుణాలను పొదుపు సంఘాలు సద్వినియోగం చేసుకోండి : డిఆర్డిఏ ఏపీడి రాజు

ముగిసిన ప్రస్థానం..

హైదరాబాద్, ఫిబ్రవరి 20: నందమూరి కుటుంబంలో ఒక యువ శకం ముగిసింది. తెలుగు సినిమా జగత్తులోకి ఉవ్వెత్తున ఎగిసిన జ్వాలలా వచ్చిన ఒక యువ తారక్ కేవలం 40 సంవత్సరాల వయసులోనే ఇక సెలవంటూ వెళ్ళిపోయింది. ఫిబ్రవరి 18న కన్నుమూసిన నందమూరి తారకరత్న అంత్యక్రియలు మహాప్రస్థానంలో కుటుంబ సభ్యుల, సన్నిహితుల అశ్రు నయనాల మధ్య ముగిసాయి. తారకరత్న కడసారి చూపు కోసం వేలాది సంఖ్యలో అభిమానులు కదిలి వచ్చారు. తారక రత్న తండ్రి మోహనకృష్ణ అంత్యక్రియలు నిర్వహించారు.

నిర్జీవంగా పడి ఉన్న తండ్రి పార్థివదేహాన్ని చూసి ఆయన ముగ్గురు పిల్లలు, భార్య పడిన మానసిక వేదన చూసి అక్కడున్న వాళ్ళ కళ్ళు చెమర్చాయి. మరీ ముఖ్యంగా రెండేళ్ల కూతురు, కొడుకు అక్కడ ఏం జరుగుతుందో తెలియక.. తమను ప్రాణంలా చూసుకున్న తండ్రి ఇక తిరిగిరాడని అర్థం చేసుకోలేని ఆ వయసులో.. వాళ్ళు చూస్తున్న అమాయకపు చూపులను చూసి ప్రతి ఒక్కరు కంటతడి పెట్టుకున్నారు. కాగా, తారకరత్న పిల్లల బాధ్యతను బాలకృష్ణ తీసుకున్నాడు. ఇకపై ఆ ముగ్గురు పిల్లలకు అన్నీ తానే అని బాలయ్య చెప్పాడు. జనవరి 27న కుప్పంలో పాదయాత్ర సందర్భంగా గుండెపోటుకు గురై కింద పడిపోయిన తారకరత్న.. 23 రోజుల పాటు బెంగళూరు నారాయణ హృదయాలయలో మృత్యువుతో పోరాడి అలిసిపోయి ఓడిపోయాడు. ఆయన ఆరోగ్యంపై ఆసుపత్రిలో జాయిన్ చేసిన రోజు నుంచి ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతూనే ఉన్నాయి. ఎవరు ఎన్ని చెప్పినా కూడా తారకరత్న మళ్ళీ క్షేమంగా బయటికి వస్తాడు.. అందరి మధ్యలోకి వచ్చి జనం కోసం నిలబడతాడు అని ఆశించిన అభిమానులకు కన్నీరుని మిగిల్చి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు తారకరత్న.

తారకరత్న మృతి పట్ల టీడీపీ నేత తీగల శేఖర్ గౌడ్ దిగ్భ్రాంతి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 20: (నేటినిజం ప్రతినిధి): తారకరత్న మృతి పట్ల టీడీపీ నేత తీగల శేఖర్ గౌడ్ సోమవారంగ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నందమూరి తారకరత్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉజ్వల రాజకీయ భవిష్యత్తు ఉన్న నందమూరి తారకరత్న చిన్న వయసులోనే మరణించడం బాధాకరమన్నారు. 23 రోజులుగా నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తారకరత్న త్వరితగతిన కోలుకుని నందమూరి అభిమానులు, టీడీపీ శ్రేణుల ముందుకు వస్తారని, బావ లోకేష్ వెంట నేను ఉన్నానంటూ వెంట నడుస్తాడనని అనుకున్న తారకరత్న అడుగుల చప్పుడు ఆగిపోవడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. ఎన్టీఆర్ కుటుంబానికి, తారకరత్న మృతి పార్టీకి తీరని లోటని, అది పూడ్చలేనిది అని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో తారకరత్నను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న నందమూరి తారకరత్న కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, ఎండీ సలీమ్, ఎండీ ఆయూబ్ ఖాన్, జెట్టి కొమురయ్య, రంగు శేషాచలం గౌడ్, శ్యాగ ప్రశాంత్, పండుగ స్వామి, ఎండీ నయీమ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరం గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా-డాక్టర్ గోలి మోహన్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 20: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గ ముంపు గ్రామమైన రుద్రవరం గ్రామాన్ని సోమవారం డాక్టర్ గోలి మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు గోలి మోహన్ ను సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో భూములను, ఉపాధిని ఆర్థిక స్థోమతను కోల్పోయి నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పరిశ్రమలను నెలకొల్పి యువత, మహిళలు, రైతులకు ఉపాధిని కల్పించాలని గోలి మోహన్ ను కోరారు.

అనంతరం తర్వాత డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ రుద్రవరం గ్రామం ఎంతో వెనుకబడిపోయిందని, అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా కోల్పోయి ఉపాధి లేకుండా ఉండడం చాలా బాధాకరమని అన్నారు. రాబోయే రోజుల్లో రుద్రవరం గ్రామంలో యువతకు, రైతులకు, మహిళలకు కోసం పరిశ్రమను నెలకొల్పి, ఉపాధిని కల్పిస్తానని హామీ ఇచ్చారు. చదువుకున్న యువతీ, యువకులకు త్వరలోనే ఒక మెగా జాబ్ మేళా నిర్వహించి ఉపాధి కల్పిస్తానని మాట ఇచ్చారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి తోడ్పడుతానని అన్నారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపుతానని గ్రామస్తులకు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు, యువకులు డాక్టర్ గోలి మోహన్ ని శాలువాతో సత్కరించారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 20: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో మృతిచెందిన తునికి బాలయ్య, ఉరగొండ వెంకమ్మల కుటుంబసభ్యులను గ్రామ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబానికి సర్పంచ్ ఊరడి రాంరెడ్డి 25 కిలోల బియ్యం, బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊరడి ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ, ఊరడి రాజిరెడ్డి (మెడికల్) కట్ట ఎల్లయ్య, గుండెల్లి రాజు, ధ్యావనపెల్లి రవీందర్, పార్వతి భూమేష్, ఊరడి కిషన్ రెడ్డి, తాడెం లచ్చయ్య, పార్వతి అంజయ్య. ఎల్ల రాంరెడ్డి, ఎండీ భాషు, గుండెల్లి బాల్ లింగం, చిట్కూరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఆఖరి టెస్టుకు ప్రత్యేక అతిథిగా ఆస్ట్రేలియా ప్రధాని..!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఉ జీలజీబ(ఎజీతీ ఎతీనీజూష్ట్రఎ : భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య రసవత్తరంగా జరుగుతున్న బోర్డర్- గవాస్కర్ సిరీస్ ఆఖరి టెస్టుకు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనెసే ప్రత్యేక అతిథిగా రానున్నారు. వచ్చే నెలలో అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఈ టెస్టును భారత ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి వీక్షించనున్నారు. ప్రధాని అయ్యాక మొదటిసారి భారత పర్యటనకు రానున్న ఆయన అహ్మదాబాద్ స్టేడియానికి వస్తారని సమాచారం. వ్యాపారం, పెట్టుబడులు, ముఖ్యమైన మినరల్స్ వంటి పలు అంశాలపై ఆయన ప్రధాని మోడీతో దౌత్యపరమైన చర్చలు జరిపే అవకాశం ఉంది.

బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ నాలుగో టెస్టు మార్చి 9 నుంచి 13 తేదీల మధ్య జరగనుంది. ఇప్పటికే రెండో టెస్టుల్లో ఘన విజయం సాధించిన భారత్ సిరీస్ క్లీన్‌స్వీప్ చేయడమే లక్ష్యంగా ఉంది. మార్చి 1న ఇండోర్ టెస్టులోనూ ఆసీస్‌ను ఓడించి వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తు ఖరారు చేసుకోవాలి అనుకుంటోంది. ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లండ్‌లోని ఓవల్ స్టేడియంలో డబ్ల్యూటీసీ టైటిల్ పోరు జరగనుంది.

పట్టుదలతో భారత్

డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆస్ట్రేలియానుఢీ కొట్టనున్న భారత్‌కు బోర్డర్ - గవాస్కర్ సిరీస్ విజయం ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. తొలి డబ్ల్యూటీసీ ఫైనల్లో ఓటమి పాలైన భారత్ ఈసారి గెలవాలనే పట్టుదలతో ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, పూజారాతో పాటు బౌలర్లు షమీ, సిరాజ్, ఆల్‌రౌండర్లు అశ్విన్, రవీంద్ర జడేజా కెరీర్ బెస్ట్ ఫామ్‌లో ఉన్నారు. దాంతో, ఈసారి ఐసీసీ టెస్టు గదను ముద్దాడేందుకు ఇండియా ఉవ్విళ్లూరుతోంది.

పెరుగుతున్న అడెనోవైరస్ కేసులు.. ఆసుపత్రుల్లో చేరుతున్న పిల్లలు

కోల్‌కతా, ఫిబ్రవరి 20: పశ్చిమ బెంగాల్‌లో అడెనోవైరస్ కేసులు పెరుగుతున్నాయి. దీంతో పిల్లలు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర వైద్య, ఆరోగ్య అధికారులు అప్రమత్తమయ్యారు. కోల్‌కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా అండ్ ఎంటరిక్ డిసీజెస్‌కి జనవరి నుంచి పలు శాంపిల్స్ పంపినట్లు ఆరోగ్య అధికారులు తెలిపారు. ఈ శాంపిల్స్‌లో 32 శాతం మందికి పాజిటివ్‌గా తేలిందని చెప్పారు. గత కొన్ని రోజులుగా వైరస్ సోకిన పిల్లలతో ఆసుపత్రులు నిండుతున్నాయని వెల్లడించారు. ఆదివారం ఇద్దరు పిల్లలు చనిపోయినట్లు వివరించారు. మరణించిన వారిలో ఒక బాబు వయసు ఆరు నెలలు కాగా, బాలిక వయసు రెండున్నర ఏళ్లు అని పేర్కొన్నారు. అయితే ఇద్దరి పిల్లల మరణానికి అడెనోవైరస్ కారణమన్నది అధికారికంగా గుర్తించలేదన్నారు.

కాగా, అడెనోవైరస్ సోకడం వల్ల తేలికపాటి జలుబు లేదా ఫ్లూ, జ్వరం, గొంతు నొప్పి, తీవ్రమైన ఉపిరితిత్తుల సమస్య, న్యుమోనియా, కండ్లకలక, కడుపులో మంట, తీవ్రమైన గ్యాస్ట్రోఎంటెరిటిస్ వంటి లక్షణాలు ఉంటాయని వైద్యులు తెలిపారు. తేలికపాటి నుంచి తీవ్రమైన అనారోగ్యాలకు దారి తీస్తుందని చెప్పారు. బలహీనమైన రోగనిరోధక శక్తి, శ్వాసకోశ లేదా గుండె సంబంధిత వ్యాధులు ఉన్న వ్యక్తులు అడెనోవైరస్ వల్ల తీవ్ర అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వివరించారు. అన్ని వయసుల వారిని ఈ వైరస్ ప్రభావితం చేస్తుందన్నారు. రోగులు దగ్గడం, తుమ్మడం, తాకడం వల్ల, మలమూత్రాల ద్వారా కూడా ఇది వ్యాప్తి చెందుతుందని వెల్లడించారు. మరోవైపు అడినోవైరస్ సోకిన వారికి నిర్దిష్ట చికిత్సా విధానం లేదని వైద్య నిపుణులు తెలిపారు. అలాగే ఆమోదించిన యాంటీవైరల్ మందులు కూడా లేవని చెప్పారు. నొప్పి నివారణ మాత్రల ద్వారా తేలికపాటి లక్షణాలు తగ్గుతాయని అన్నారు. వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధించడమే ఉత్తమ మార్గమని వెల్లడించారు. ఎల్లప్పుడూ సబ్బుతో చేతులు కడుక్కోవాలని, పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

ఢిల్లీలోని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఇంటిపై రాళ్ల దాడి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: ఆల్ ఇండియా మజ్లిస్ ఏ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఇంటిపై రాళ్ల దాడి జరిగింది. ఢిల్లీలోని తన ఇంటిపైగుర్తుతెలియని వ్యక్తులు రాళ్లతో దాడి చేశారని, ఈ దాడిలో ఇంటి కిటికీలు దెబ్బతిన్నాయనిఅసదుద్దీన్ ఒవైసీ ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2014 వ సంవత్సరం నుంచి తన ఇంటిపై ఆగంతకులు రాళ్ల దాడి చేస్తున్నారని, ఆదివారం రాత్రి జరిగిన ఈ రాళ్ల దాడి నాల్గవ ఘటన అని అసద్ ట్వీట్చేశారు. ఆదివారం రాత్రి తాను జైపూర్ నుంచి ఢిల్లీ ఇంటికి 11.30 గంటలకు తిరిగిరాగా రాళ్ల దాడి జరిగినట్లు పనివాళ్లు చెప్పారని, ఈ దాడిలో పలు కిటికీలు పగిలిపోయాయని ఎంపీ అసద్ ట్వీట్ లో పేర్కొన్నారు. ఎంపీ ఫిర్యాదుతో ఢిల్లీలోని అశోకా రోడ్డులో ఉన్న అసద్ ఇంటిని ఢిల్లీ డీసీపీ సందర్శించి రాళ్ల దాడి ఆధారాలు సేకరించారు. తన ఇంటి పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీని సేకరించి రాళ్ల దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ అసద్ డిమాండ్ చేశారు.

నేడు నర్సింగాపూర్ గ్రామంలో ఉచిత మేగా వైద్య శిబిరం

-వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి
-ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని వికాస్ రావు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 20: (నేటినిజం ప్రతినిధి): సంచార ఆరోగ్య రథంచే ఉచిత మేగా వైద్య శిబిరంఏర్పాటు చేసి, ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నట్లుప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో గ్రామీణప్రాంత ప్రజలందరికీ అత్యుత్తమమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో ప్రతిమ ఫౌండేషన్ వారు, ప్రతిమ ఇనిస్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్, నగునూర్, కరీంనగర్ వారి సహకారంతో అనుభవజ్ఞులైన స్పెషాలిటీ డాక్టర్లచే అత్యాధునికధునిక డయాగ్నోస్టిక్ సేవలను ఉచితంగా ప్రతిగ్రామంలో ప్రజలందరికి అందుబాటులోకి తేవాలనే గొప్ప ఆలోచనతో ప్రతిమ సంచార ఆరోగ్య రథంను రూపకల్పన చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా స్థోమత లేని బీద, బడుగు, బలహీన వర్గలా వారికి అత్యున్నత వైద్యసేవలు, అత్యాధునికధునిక డయాగ్నోస్టిక్ సేవలను వారి గ్రామంలోనే అందించే విధంగా పని చేయటం ఈ ప్రతిమ సంచార ఆరోగ్య రథం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతిమ సంచార ఆరోగ్య రథం ద్వార ప్రతి గ్రామంలో బిపి, షుగర్, గుండె సంబందిత వ్యాదులు, వివిద రకలైన క్యాన్సర్లు, ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల వల్ల బాధపడుతున్న వారిని ముందుగానే గుర్తించి, ఆ వ్యాదుల తీవ్రతను బట్టి తగిన సాలహాలు, సూచనలు, మెరుగైన వైద్య సేవలను అందించగలుగుతుందన్నారు. ప్రతిమ సంచార ఆరోగ్య రథంచే

ఎక్స్ - రే, ఎలక్ట్రో కార్డియోగ్రామ్, కార్డియాక్ ప్రొఫైల్, మమ్మోగ్రఫీ, మినీ లాబొరేటరీ, ఈ క్యాంపు ద్వారా ప్రత్యేకంగా మహిళలకు, యుక్త వయసు బాలికలకు 3 నెలలకు సరిపడ ఉచిత సానిటరీ ప్యాడ్స్ పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 21 మంగళవారం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ రాపెల్లి గంగాధర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు, మహిళల కోరిక మేరకు ప్రముఖ రేడియాలజిస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ హెల్త్ క్యాంప్ లో స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో ఎవరికైనా తదుపరి వైద్య సేవల అవసరమైతే ప్రతిమ హాస్పిటల్, నగునూర్, కరీంనగర్ కి రిఫర్ చేస్తారని పేర్కొన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపుకి అందరూ విచ్చేసి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు 95501 60901, 7702304450 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

టీఎస్ఆర్టీసీ ఏసీ స్లీపర్ బస్సులు వచ్చేస్తున్నాయ్..!

- మంత్రి పువ్వాడ సూచనలతో మార్చిలో అందుబాటులోకి 16 ఏసీ స్లీపర్ బస్సులు
- కొత్త బస్సును పరిశీలించి, ప్రయాణికులకు కల్పిస్తోన్న సౌకర్యాలపై ఆరా సంస్థ ఎండి ఆరా

ఖమ్మం, ఫిబ్రవరి 20: (నేటినిజం ప్రతినిధి): ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించేందుకు రాష్ట్రంలోనే మొదటి సారిగా ఏసీ స్లీపర్ బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ)అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రయాణికుల సౌకర్యార్థం ఇప్పటికే కొత్త సూపర్ లగ్జరీ, నాన్ ఏసీ స్లీపర్, సీటర్ కమ్ స్లీపర్ బస్సులను ప్రారంభించిన సంస్థ.. సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి మరింతగా చేరువ అయ్యేందుకు హైటెక్ హంగులతో ఏసీ స్లీపర్ బస్సులను రూపొందించింది. ప్రైవేట్ బస్సులకు ధీటుగా రూపొందించిన 16 కొత్త ఏసీ స్లీపర్ బస్సులు మార్చి నెలలో అందుబాటులోకి రాబోతున్నాయి. కర్ణాటకలోని బెంగళూరు, హుబ్లీ, ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, తిరుపతి, తమిళనాడులోని చెన్నై మార్గాల్లో ఈ బస్సులను సంస్థ నడపనుంది. నాన్ ఏసీ స్లీపర్ బస్సుల మాదిరిగానే ఏసీ స్లీపర్ బస్సులకు లహరిగా సంస్థ నామకరణం చేసింది. ఆయా బస్సులను మార్చి నెల నుండి అందుబాటులోకి తీసుకురావాలని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇప్పటికే సంస్థకు ఆదేశాలు ఇచ్చారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రజా రవాణాను మరింత పటిష్ట పరచి, సేవలను మరింత విస్తరించాలని సంకల్పంతో టిఎస్ ఆర్టీసీని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.

ఈ మేరకు హైదరాబాద్ లోని బస్ భవన్ ప్రాంగణంలో కొత్త నమూనాతో ఏసీ స్లీపర్ బస్సును టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, పరిశీలించారు. బస్సులో ప్రయాణికులకు కల్పిస్తోన్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించి.. ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తెలంగాణలో మొదటిసారిగా అందుబాటులోకి తీసుకువస్తోన్న టీఎస్ఆర్టీసీ ఏసీ స్లీపర్ బస్సులకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి. రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఆపరేషన్స్)పీవీ మని శేఖర్, చీఫ్ పర్సనల్ మేనేజర్(సీపీఎం)కృష్ణ కాంత్, చీఫ్ ఎంప్లాయీస్ లైజన్ ఆఫీసర్ ఇంజనీర్(సీఎంఈ)రఘునాథరావు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్(సీటీఎం) జీవన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బస్సు ప్రత్యేకతలివే..!

12 మీటర్ల పొడవు గల ఏసీ స్లీపర్ బస్సుల్లో లోయర్ 15, అప్పర్ 15తో 30 బెర్తుల సామర్థ్యం ఉంది. బెర్త్ ల వద్ద వాటర్ బాటిల్ పెట్టుకునే సదుపాయంతో పాటు మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉంటుంది. ప్రతి బెర్త్ వద్ద రీడింగ్ ల్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఏసీ స్లీపర్ బస్సుల్లో వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయం కల్పించారు. వాటిని టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూంనకు అనుసంధానం చేయడం జరుగుతుంది. ప్రయాణికుల సౌకర్యార్థం ఏసీ స్లీపర్ బస్సుల్లో వైఫై సదుపాయాన్ని కల్పించారు. ప్రతి బస్సులోనూ రెండు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అవి కేబిన్‌లో, బస్సు లోపల ఉన్నాయి. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా ఉంటుంది. బస్సుకు ముందు వెనక ఎల్ఈడీ బోర్డులుంటాయి. అందులో గమ్యస్థానాల వివరాలు కనిపిస్తాయి. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు బస్సుల్లో ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం(ఎఫ్ డీఎస్ఎస్)ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం బస్సుల్లో ఉంటుంది.

జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం నాడు దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎదుపాయలలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. చిత్రంలో జెడ్పి సీఈఓ శైలేశ్, ఆర్డీఓ సాయి రామ్, మిదం భగీరద అఫికస్థి కమలాకర్, ఫిషరీస్ ఎడి రజిని, ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఆ లయ ఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలు సాఫీగా, పగడ్బందీగా నిర్వహించాలి

ఖమ్మం, ఫిబ్రవరి 20: (నేటినిజం ప్రతినిధి): మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలు సాఫీగా, పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్ మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 15 నుండి మార్చి 2 వరకు ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి 4వ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్, మార్చి 6న ఇన్విరాన్ మెంట్ పరీక్షలు, 15 మార్చి నుండి ఇతర సబ్జెక్టుల పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ స్టేట్ బోర్డు, హైదరాబాద్ ఆదేశాలను జారిచేసిన క్రమంలో జిల్లాలో పరీక్షల నిర్వహణకు 63 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇట్టి కేంద్రాల్లో 17,890 మంది మొదటి, 17,967 రెండవ సంవత్సరం మొత్తంగా 35,857 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రాక్టికల్, థియరీ పరీక్షల ప్రశ్నపత్రాల భద్రపర్చుటకు పటిష్ట ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు పరీక్షా కేంద్రాలకు నిరంతరాయంగా విద్యుత్ చేయాలని, పరీక్షల సమయంలో సమయానికి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు.

పరీక్షా కేంద్రాల్లో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గదిలో సిసి కెమెరా ల నిఘాలో ఉన్నట్లు స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో అనుమతించకూడదని ఆయన తెలిపారు. త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. కేంద్రం దగ్గర్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆయన అన్నారు. కేంద్రం లోపల, పరిసరాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, జెడ్పిసిఇఓ వివి.అప్పారావు, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవిబాబు, ఎన్పి ఏసిపి డి. ప్రసన్నకుమార్, జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖరశర్మ, జిల్లా వైద్యాధికారి డా. బి. మాలతి, ఆర్వీవోలు జ్యోతి, ప్రత్యూష, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.

అమృతలత జీవనసాఫల్య పురస్కారం - 2022
కావ్యరచన
నవలా రచన
చిత్రలేఖనం
ఆచార్య మసన చెన్నప్ప
సన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి
డా॥
సభాధ్యక్షులు
ముఖ్యఅతిథి
విశిష్ట అతిథి
వ్